VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No. H/VJ 47

విశాలాంధ్ర

704157

సంపుటి 26 సంచిక 225 | విజయవాడ 10—12—76 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

బస్తర్‌లో రు 70 కోట్లతో ఉక్కు ముక్కల కర్మాగారం

జగదల్‌పూర్ (బస్తర్), డిసెంబర్ 8

బస్తర్‌లో రు. 70 కోట్లతో ఉక్కుముక్కల కర్మాగారం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని బైలాడిల్లా ముడి ఇనుము ప్రాజెక్టు జనరల్ మేనేజర్ తెలియచేశారు.

ఈ కర్మాగారం సంవత్సరానికి 25 లక్షల టన్నుల ఉక్కుముక్కలను ఉత్పత్తి చేస్తుంది. ఉక్కుముక్కల ఎగుమతివల్ల సంవత్సరానికి రు 40 కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది.

సంక్షిప్తవార్తలు

జోర్డాన్ సుండివేలాది విదేశీయుల బహిష్కరణ

అమ్మాన్: డిసెంబర్ 9 జోర్డాన్‌లో విదేశీయుల వ్యాపారాలను ప్రభుత్వం నిషేధించడంతోత్వరలో వేలాదిమంది జోర్డాన్‌ను వదలి వెళ్ళనున్నారు. ఈ నెల 22 నుండి నిషేధం అమలుకానుంది. దీనిని అమలు చేయని వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

బిలియన్ నిధి

వియన్నా: వ్యవసాయాభివృద్ధికి నిధి యన్ డాలర్ల అంతర్జాతీయనిధి లక్ష్యాన్ని నిర్ణయిస్తూ ఎన్నిక పారిశ్రామిక దేశాలు, మరి ఎగుమతి దేశాలు విన్న ఇక్కడి ఒప్పందం చేసుకున్నాయి.

లెబనాన్‌లో మర్డర్

బీరుట్: లెబ్బనీస్ రిపబ్లికన్ ఫ్రంట్ నాయకుడు రిహాద్దుపట్టణతివాది, ఇతనితో సైనికులమధ్య కాల్పులుజరిగాయి ఆ రాత్రి ఇక్రాయిల్ శరణార్థి శిబిరాలపై లెబనాన్‌లోని అనేక గృహాలు నాశనమయ్యాయి.

నూనె ఒప్పందం

కౌలాలంపూర్: ఉత్పత్తి పంపకంపై పెట్రోలియా నేషనల్ ఆయిల్ కంపెనీ నిన్న అబెరికా ఒహియోజాతి కంపెనీ ఎన్రాన్‌తో మరో ఒప్పందం చేసుకుంది, పెట్రోలియా పట్టిపు తీరాన నూనె అన్వేషణ, ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటును గత ఏడాది ఎన్రాన్ రద్దుచేసింది.

సైనికోత్సవాలు

ఉత్తర రంగూన్: భారత సైనిక సేవా దళాల 216 వ వార్షికోత్సవాన్ని నిన్న ఉత్తరరంగూన్‌లో అనేకచోట్ల జవాన్లు సైనికాధికారులు జరుపు కున్నారు. సైన్యాధిపతి జనరల్ టి.ఎన్. రైనా, ఉత్తరరంగూన్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ దేవ్రా, దక్షిణరంగూన్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ అమరసింగ్‌లు పాల్గొనడంపై పలువురు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

నాటో వాయిదా

బ్రసెల్స్: స్పెయిన్ దూరవైపై ఎగిరే రాడార్ నేత్రాలు, దళాన్ని విస్తరించాలా లేదా అన్న సమస్యపై నాటో కూటమి రక్షణ మంత్రుల సమావేశాన్ని నిన్న రెండు రోజులపాటు వాయిదా వేశారు. తూర్పుదేశాలకి భర్తీయ్యే 2.5 బిలియన్ డాలర్ల వ్యయాన్ని తమలో ఎవరెవరు ఎంత వంచుకోవాలన్న విషయమై ఏకాభిప్రాయం కాలేదు.

నిధులే నిలువు

జెనీవా: జెనీవా మహాసభ జయప్రదమవడం అవకాశాలు సగానికి సగం ఉన్నాయని తమక సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు ఆఫ్రికన్‌లు సిద్ధంగా వుండాలని రొడీషియా జాతివివాదనాయకుడు (జాపూ) పదానంగీ సిథోలే నిన్న చెప్పారు. ఆఫ్రికాలో అధ్యక్షులు, జింబాబ్వే గెరిల్లా గ్రూపుల నాయకులు పాల్గొనడంకుదుపయిన టాంజానియా, జాంబియా మొజాంబిక్, అంగోలా, నైజీరియా, జైరేలలో పర్యటించి వచ్చారు.

నాంబియా రాజ్యాంగం

విండోక్: నాంబియా "స్వాతంత్ర్యం" ఇచ్చే ముసాయిదా రాజ్యాంగం వచ్చేనెలకు సిద్ధమవుతుందని దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజ్యాంగ సభ కమిటీ నిన్న తెలిపింది.

హంగరీ ప్రధాన రిపబ్లిక్ అధ్యక్షులు లోసాన్టిక్ ఉల్లి విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ అహ్మద్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభృతులు మంగళవారంనాడు స్వాగతం చెప్పిన దృశ్యం

గోదావరిలోయలో 205 కోట్లటన్నులబొగ్గునిక్షేపాలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 9

గోదావరి లోయలో 20.5 కోట్ల 50 లక్షల టన్నుల బొగ్గునిధులున్నాయని ప్రాథమిక ఎరిశోధనలో వెల్లడయింది.

ఆంధ్రప్రదేశ్ భూగర్భ సర్వే ఉత్తర విభాగం ఈ నిధులపరిశీలనగావించింది. త్రవ్వకాల పథకం రూపొందించేందుకై అధికారులకు సర్వే అప్పగించింది.

రామగుండం ప్రాంతంలో తవ్వకాల సంపర్కంగా విస్తారమైన బొగ్గు నిధులుకొల్లలుగా లభించాయి. కొత్తప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలకై అన్వేషణ సాగుతోంది.

మొత్తం బొగ్గు వున్న ప్రాంతం 2 వేల చదరపు మైళ్ళుగా 200 చదరపు మైళ్ళలో మాత్రమే సర్వే జరిగిందని రాష్ట్ర భూగర్భ సర్వే (ఉత్తర విభాగం) డైరెక్టర్ ఉత్తరయం. ఆర్. సుబ్రహ్మణ్యం తెల్పారు. మిగతాప్రాంతాల్లోచేగంగా సర్వేజరిపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఆరవ ప్రణాళికాలంలోనికి (1979 - 80) రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తిశక్తి 10 కోట్ల 10 లక్షల టన్నులకు చేరుతుంది. ఐదవ ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి 80లక్షలటన్నులు జరిగింది. ఆరవ ప్రణాళికాలంలోనికి ఇది 10 లక్షలకు 20 వేల టన్నులకు చేరుతుందని రైల్వేలు అవసరాలేగాక కొత్తగూడెం థర్మల్ ఎదుపుల కర్మాగారాల అవసరాలు తీర్చగలదని అంచనా.

రైల్వేలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఎరువులు తదితర అనేక ఉప ఉత్పత్తులకు బొగ్గు, లిగ్నైట్‌లను విస్తారంగా వాడతారు.

ఖమ్మంలో 55 కోట్లు, వరంగల్‌లో 3 కోట్ల టన్నుల నిధి

వరంగల్ జిల్లాలో వనపర, చిల్కూరు, వెంకటాపురంలో 3 కోట్ల టన్నుల బొగ్గు వుందని తవ్వకాల్లో వెల్లడయింది.

ఖమ్మంజిల్లాలో మధ్యంగా ఇల్లెందు, కొత్తగూడెంలలో బొగ్గు మందం 3 మీటర్ల నుండి 38 మీటర్ల వరకూ వుంది. అక్కడ 330 మీటర్ల లోతువరకూ 55 కోట్ల టన్నుల బొగ్గు వుందని అంచనా. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పరిశీలించగా సింగపట్నం నుండి మణుగూరు వరకూ 6 కోట్ల 80 లక్షల టన్నుల నిధులున్నాయి. వీటిని సింగరేణి కాలరీస్ వెలికి తీస్తున్నది.

సింగరేణి కాలరీస్ పరిధిలోవున్న ప్రాంతాల్లో 20 కోట్ల టన్నుల బొగ్గు వుందని అంచనా. గోదావరి ఉత్తర తీరాన దక్షిణ రేవారా (అసిఫాబాద్) నుండి ఇందారం వరకూ బొగ్గు లభిస్తుంది.

విదేశీమారకంతో వాణిజ్యం

హంగరీ సూచన; భారత్ యోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 9

మారకానికి వీలులేని రూపాయి వాణిజ్యం బదులు విదేశీమారకం వాణిజ్యానికి మరలాలని హంగరీ ప్రతిపాదించింది దీనినితీవ్రంగా పరిశీలించేందుకు భారత్ అంగీకరించింది.

దిగ్విజయ వాణిజ్యం, చెల్లింపుల వార్షిక ఒప్పందంపై నిన్న సంతకంచేసిన హంగరీ విదేశీ వాణిజ్య ఉపమంత్రి ఇస్త్వాన్ దోరాక్ పై ప్రకటనచేశారు.

మారకానికి వీలులేని రూపాయి వాణిజ్యం రెండు దేశాల వాణిజ్య ప్రగతిని అడ్డుపడుతోంది గమనించి విదేశీమారక వాణిజ్యానికి మార్గాలని ఆయన సూచించారు.

1977 లో 7 కోట్ల 10 లక్షల రూపాయల వాణిజ్యాన్ని తలపెట్టిన మరో ఒప్పందంపై ఇరుపక్షాలూ సంతకాలు చేశాయి. సరుకుల వాణిజ్యంలో సాంప్రదాయిక వస్తువులు అధనంగా సూతన విస్తరణ జరగాలని దోరాక్ కోరాడు.

అల్యూమినియం, దాని ఉపఉత్పత్తులకు సంబంధించి తాము గణనీయమైన అభివృద్ధి సాధించిన దృష్ట్యా ఆ రంగంలో సంయుక్త పరిశ్రమలను కాంక్షిస్తున్నామన్నాడు. అలాంటి పథకాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని హంగరీ సమకూర్చ గలదు. ఉత్పత్తులలో కొన్నిటిని కొనుగోలు చేయగలదు అన్నాడు

రు. 3 కోట్ల విలువ గల పాదరక్షల దిగుమతికై స్వేచ్ఛాపేడింగ్ కార్పొరేషన్‌లో హంగరీ నున్న కాంట్రాక్టు చేసుకుంటుంది. దారక్ నుండి గ్రామఫోన్ రికార్డులు దిగుమతికి ఇటీవల ఒప్పందం జరిగింది.

భారత్-జెక్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 9

ఈనెల 15న ఇక్కడ ప్రారంభంకానున్న భారత-జెకోస్లవేకియా మంత్రిత్వ స్థాయి సంయుక్త కమిటి సమావేశంలో సూతన ఆర్థిక వాణిజ్య సహకార అవకాశాలు కనుగొంటారు.

ఆ సమావేశానికి సన్నాహకంగా రెండు దేశాల అధికారులు నేడు చర్చలు జరుపుతున్నారు. మూడు రోజులపాటు జరగనున్న సంయుక్త కమిటీ సమావేశం అనంతరం ప్రకటనపై సంతకాలు జరుగుతాయి.

సోషలిస్టు దేశాలతో భారత వాణిజ్యంలో పోలియట్ పోలాండ్‌ల తర్వాతజెకోస్లవేకియా మూడవ పెద్ద భాగస్వామి. గత ఏడాది రెండు దేశాలమధ్య రు. 76 కోట్ల వాణిజ్యం జరిగింది. ఈ ఏడాది జనవరి జూలై మధ్యనే రు. 67 కోట్ల వ్యాపారం జరగగా భారతకు అనుకూలంగా రు. 1 కోటి మిగిలింది.

మార్చి నాటికి రాష్ట్రంలో మరో 7 చక్కెర ఫ్యాక్టరీలు

పీలాకపట్నం, డిసెంబరు 9

వచ్చే మార్చినాటికి రాష్ట్రంలో 7 నూతన చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ప్రకటించారు.

ఇక్కడకు 60 కిలోమీటర్ల సమీపంలో నున్న భీమసింగి గ్రామంలో సహకార చక్కెర ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ అయన పై విధంగా అన్నారు.

రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి నిశ్చయంతో వుందని. ఈ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో అవకాశాలు కూడా వున్నాయని ఆయన చెప్పారు.

కడప, మిర్యాలగూడెంలో నెలకొల్పబడుతున్న చక్కెర ఫ్యాక్టరీలు ఈ సంవత్సరంలోనే ఉత్పత్తిని ప్రారంభిస్తాయని, రేటీగడలు, తాండవలలో నెలకొల్పబడుతున్న చక్కెర ఫ్యాక్టరీలు వచ్చే సంవత్సరం ఉత్పత్తిని ప్రారంభిస్తాయని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని ప్రధాన ఉరోపన్ ప్రాంతాలు వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి అవుతాయని భావించబడుతున్నందున చెరుకు పంట పండించేందుకు మంచి అవకాశాలున్నాయని చెప్పారు.

రాష్ట్రంలో ప్రత్యేకంగా మెరక ప్రాంతాలలోగల భూగర్భజల వనరులను వినియోగించుటకు సందుకు అన్ని చర్యలు తీసుకోవలసిందిగా ఆయన కోరారు.

ఎరువులు విత్తనాలు, పశుగ్రాసాన్ని సైతం రైతులకు సరఫరా చేసే పద్ధతి చిమలలో వున్న మహారాష్ట్రలో చక్కెర ఫ్యాక్టరీల పని తీరును ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన చెప్పారు.

ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరచేందుకు దోహదం చేసే చెరకు, జూట్ పండించు, పాడి పరిశ్రమను విశాఖజిల్లాలో అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

రెండు సంవత్సరాల తర్వాత గోదావరి జలాలను విశాఖపట్నానికి అందించే పైపు పథకం ప్రాజెక్టుపై దర్యాప్తును పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలుపుతూ, విశాఖజిల్లాప్రజలు ప్రత్యామ్నాయ వనరులను గురించి కూడా ఆలోచించాలని కోరారు.

పాపుల త్రవ్వకంలోనూ, వ్యవసాయ అవసరాలను అందించటంలోనూ, సహకార సెంట్రల్ బ్యాంకులు కైతలకు సహాయాన్ని అందించగలవన్నారు. అవసరమైతే ఇందుకు సంబంధించి ప్రత్యేక సదుపాయం కోసం రిజర్వుబ్యాంకును ఒక పథకాన్ని పంపటం జరుగుతుందన్నారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర చక్కెర పరిశ్రమల మంత్రి శ్రీ కె.టి. నరసప్ప ప్రసంగిస్తూ, రాష్ట్రంలో 50 వేల మందికి ఉపాధి కల్పించేందుకుగానూ చక్కెర ఫ్యాక్టరీలను విస్తరించవలేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు.

అన్ని షుగర్ ఇంగేషన్ ప్రాజెక్టుల కమాండ్ ఏరియాలలోనూ చక్కెర ఫ్యాక్టరీలను నెలకొల్పే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

వచ్చే సంవత్సరం నాటికి చక్కెర ఫ్యాక్టరీలలో చెరకు అడించే శక్తిని 15 వేల టన్నుల నుండి 20 వేల టన్నులకు పెంపు చేయడం జరుగుతుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తున్న ఇండియన్ సీమింగ్ ప్రాజెక్టు ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీ యస్.కె. పోండి ప్రసంగిస్తూ, తాము ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర ఫ్యాక్టరీని నిర్మించటం ఇదే ప్రథమమని చెప్పారు.

ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ కె. జయభారత రెడ్డి ప్రసంగిస్తూ రైతుల నుండి ఇప్పటికే షేర్ కాపిటల్‌గా రు. 80 లక్షలు సేకరించటం జరిగిందని, మరో రు. 10 లక్షలను త్వరలో సేకరించటం జరుగుతుందని ఆయన చెప్పారు.

నగరంలో విషం త్రాగి అరుగురి మృతి

హైదరాబాదు, డిసెంబరు 9

నగరంలో ఒక స్వర్ణకారుల కుటుంబానికి చెందిన అరుగురు వ్యక్తులు విషం త్రాగి మరణించారు.

కాంతిపురంలో నివసిస్తున్న శ్రీ యాదగిరి ఆయన కుటుంబ సభ్యులు ఐదుగురు ఈ ఆత్మహత్యకు పాల్పడ్డారు.

మరణించినవారిలో శ్రీ యాదగిరి, ఆయన భార్య సుమిత్రాబాయి, కుమార్తెలు రేణుక, శ్రీ లలిత, రమాదేవి (9 మాసాలు) వున్నారు.

నిన్నరాత్రి 9½ గంటల ప్రాంతంలో విషం త్రాగిన ఈ వ్యక్తులు వాంతులు చేసుకున్న శబ్దం విని ప్రక్క ఇంటిలో వుండున్న హోంగార్డ్ కానిస్టేబుల్ ఇంటి యజమాని శ్రీ యాదగిరి ఇంటి తలుపులుతట్టాడు ప్రయోజనం లేకపోయినందున తలుపులు బద్దలు కొట్టి, ఇంటిలో ప్రవేశించి అరుగురిని ఉస్మానియా ఆస్పత్రికి చేర్చినప్పటికే వారి స్థితి విషమించినందున మృతి చెందారు.

ఈ కుటుంబంలో శ్రీ యాదగిరి కుమార్తె ఇరుగు పొరుగు సంబంధాల రీత్యా ఇంటర్ ఇంగ్లీషు చదువుతున్న సమయాలు తగ్గించి వచ్చునని, కాంతి. పక్కవారను అభివృద్ధి చేసుకు మెరుగుపడ లక్ష్యమని అన్నారు.

ఢాకా నుండి జగ్‌జీవన్‌రాం రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 9

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం ఢాకా నుండి నేటి మధ్యాహ్నం ఇక్కడికి చేరుకోన్నారు.

ఆయన ప్రయాణం చేసిన విమానం దండం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగి తదుపరి ఢిల్లీ బయలుదేరింది.

నిన్న రాత్రి ఢాకాలో స్వల్పంగా భూకంపం చేసిన శ్రీ జగజీవన్‌రాం ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం మెరుగ్గావుందని, ఆయన్ను పరీక్షించిన డాక్టర్ ప్రయాణానికి అనుమతించారని ఢిల్లీ నుండి సమాచార్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

ఢాకాలో ఉదయం 8.00 గంటలకు ముగ్గురు సీనియర్ డాక్టర్లు ఆయన్ను పరీక్షించారు. ఆయన రక్తపుపోటు, ఎలక్ట్రో-కార్డియోగ్రామ్ సాధారణంగావుందనిఇక్కడకుఅందిన అధికార సమాచారంవలన తెలుస్తోంది.

ప్రయోజనకరమైన భారత్-బంగ్లాచర్చలు

శ్రీ జగ్‌జీవన్‌రాం వెల్లడి

ఢాకా, డిసెంబర్ 9

గంగా జలాలను వంచుకొనడంపై గత మూడు రోజులుగా జరిగిన చర్చలు ప్రయోజనకరమైనవని పరస్పర-చర్చల్లోపాల్గొంటున్న భారత ప్రతినిధివర్గ నాయకుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం గత రాత్రి ఇక్కడి అన్నారు.

ఇంగ్లాండ్ ప్రతినిధివర్గ నాయకుడు, డిప్యూటీ మార్షల్ ఆఫ్ ఎయిర్ సైన్సెస్ ఎం. హెచ్. ఖాన్ గౌరవార్థం ఆయన చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఈ చర్చల్లో ఒకరి పై మరి ఒకరు అర్థం చేసుకోవడంలో పురోగతి సాధించబడిందని అన్నారు.

వ్యక్తిగతంగా ఈ భావనను నిలబెట్టుకొనడం ద్వారా ఢాకాలో త్వరలో జరగబోయే చర్చల్లో ఒక ఒప్పందాన్ని సాధించవచ్చునని అన్నారు.

"మైత్రిని పటిష్టం చేసుకోవడం, మంచి ఇరుగు పొరుగు సంబంధాలకి మార్గాలను అన్వేషించడం "మన ఉన్నత లక్ష్యం"లని ఆయన అన్నారు.

ఛీఫ్ అడ్మిరల్ ఖాన్ మాట్లాడుతూ మంచి ఇరుగు పొరుగు సంబంధాల రీత్యా ఇండో ఇంగ్లండ్ మధ్యనున్న సమస్యలు తగ్గించి వచ్చునని, కాంతి. పక్కవారను అభివృద్ధి చేసుకు ఉమ్మడి లక్ష్యమని అన్నారు.

జాతీయ మిల్క్ గ్రిడ్‌కు సన్నాహాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 9

పాలు, పాలఉత్పత్తులను సంబంధించి గిరాకీ, సరఫరాలను సమర్థవంతంగా సమతూరంలో వుంచేందుకై భారత దేశం త్వరలో బాగా అభివృద్ధి చెందిన జాతీయ మిల్క్ గ్రిడ్‌ను ఏర్పాటుకనుంది. ప్రతిపాదనలోని జాతీయ పంపిణీ యంత్రాంగానికి సంబంధించి అప్పటికే కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ పథకం ప్రకారం ముందు రాష్ట్ర గ్రిడ్‌లు, ఆ తదుపరి ప్రాంతీయ గ్రిడ్‌లు ఏర్పరచబడతాయి. యీ ప్రాంతీయ గ్రిడ్‌ల సంతానంతో జాతీయగ్రిడ్ ఏర్పడుతుంది. జాతీయ గ్రిడ్ యూనియన్వారికి ఒక ఉపబద్ధమైన యంత్రాంగం అవసరం. పథకం సంవర్ధకశాఖ రాష్ట్రాల వ్యవహారం అయినందున అటువంటి యంత్రాంగ చేపడానికి ఏర్పరచడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం ఎకాభిప్రాయాన్ని సాధించవలసివుంటుంది.

ఈ విషయంలో అప్పటికే చర్చలు ప్రారంభమయినవి.

పాల సరఫరా, గిరాకీ మధ్య సమతూకాన్ని సాధించడమేగాక, దేశంలో వివిధ ప్రాంతాలలోని మిగులు పాలను ఇతర ప్రాంతాలకు పంపడంద్వారా పాల అభివృద్ధి పరిశ్రమలకు సాధ్యపని వుంటుంది.

అంతర్జాతీయ ప్రమాణాలలో పోల్చి చూస్తే ప్రస్తుతం పాలు అధికంగా వున్న మన పాల ప్రాజెక్టుల ఉత్పత్తి వ్యయం తగ్గడానికి కూడా ఇది దోహదపడుతుంది.

ప్రతిపాదనలలోని ఈ పథకం సమూనాలో ఇప్పటికే గుజరాత్‌లో రాష్ట్ర మిల్క్‌గ్రిడ్ పనిచేస్తోంది. గుజరాత్, మహారాష్ట్రల మధ్య పరస్పరంగానే అటూ, ప్రాంతీయ గ్రిడ్‌లు భారీగా ఏర్పాటై వున్నాయి. ఇతర రాష్ట్రాల్లో కూడా త్వరలోనే అటువంటి గ్రిడ్‌లను ఏర్పర్చనున్నాయి.

ఏపథకం రాష్ట్రాల్లో ఇప్పటికే 10 పీడర్ బ్యాలెన్సింగ్ డైరీలు చేస్తున్నాయి. మరో 10 పూర్తికావస్తున్నాయి.

ఇప్పటికే పనిచేస్తున్న డైరీలు: పంజాబ్‌లోని భటిండా, యూపీ లోని గజరాత్‌లోని హిమ్మత్‌నగర్, అనంద్, మెహసానా, మహారాష్ట్రలోని జలగాన్, పశ్చిమ బెంగాల్‌లోని మాతిగారా, ఉమిశ నదులోని మదురై, బీహార్‌లోని బరౌనీ, హర్యానాలోని రోహతక్.

నిర్మాణం పూర్తి కావస్తున్న డైరీలు ఈ క్రింది కేంద్రాల్లో వున్నాయి: రాజస్థాన్‌లోని బికనీర్, జోధ్‌పూర్, ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్, వారణాసి, బీహార్‌లోని పాట్నా, ఆంధ్ర ప్రదేశ్‌లోని సంగంజాగర్లమూడి, పశ్చిమ బెంగాల్‌లోని బర్‌దెంగ, మహారాష్ట్రలోని ఖురియా, ఉమిశనదులోని తిరోడ్.

(ఐ.ఎ.ఎ.)

చర్మ పరిశ్రమ ఆదాయం అట్టడుగు వర్గాలకు అందాలి !

పరిశ్రమలమంత్రుల సమావేశంలో శ్రీ టి.ఎ. పాయ్ సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 9

చర్మం, చర్మ ఉత్పత్తుల అభివృద్ధిపై రాష్ట్ర పరిశ్రమల మంత్రుల సభ నేడిక్కడ ప్రారంభమయింది.

రానున్న సంవత్సరాలలో కార్యాచరణ పథకాన్ని రూపొందించాలని కేంద్రమంత్రి శ్రీ టి. ఎ. పాయ్ సభను విజ్ఞప్తిచేశారు. చర్మ పరిశ్రమ పురాతన గ్రామీణప్రాంతాలలో, పల్లెల్లో ఉన్నాయి. ఈ మొత్తం స్వరూపంనుండి వచ్చేఆదాయాన్ని చర్మాలు వెదికి తెచ్చేవారికి, దాన్ని శుద్ధిచేసేవారికి అందించాలి.

ఏకిలో అత్యధికులు బలహీన వర్గాలవారు కనుక ప్రాథమిక స్థాయిలో చర్మ పరిశ్రమ నిర్మాణయుంలంగా అభివృద్ధి చెందడం చాల అవసరమన్నాడు.

ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన చర్యల ఫలితంగా ఎగుమతులు రు. 4 కోట్ల 33 లక్షల (1965_66) నుండి రు. 22కోట్ల 62 లక్షలకు (1976_77) కు పెరిగాయి.

చర్మ పరిశ్రమలో భాగస్వాములకు ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలోని వారికి అదాయం పంచకం పట్ల అత్యంత శ్రద్ధ చూపాలన్నారు.

ఇంతవరకూ సాధారణ చర్మాన్ని శుద్ధి చేసి, ఉత్పత్తి, ఎగుమతులను సర్దం చేయడానికే ప్రాధాన్యత నిచ్చాం. జాతీయ అంతర్జాతీయ మార్కెట్‌లలో చర్మం తదుపరిమైన శుద్ధిని కూడా పొందించాలి

భారత లెదర్ కార్పొరేషన్, వారి గ్రామ పరిశ్రమల కమిషన్ సహకారంతో అన్ని రాష్ట్రాల్లో సేకరణ కేంద్రాలు ఏర్పరచే పథకాలను చర్మ అభివృద్ధి కార్పొరేషన్ తయారు చేయాలి. గ్రామీణాంచలంనుండి పశువు చెల్లింపుపై ముడి తోళ్లు, చర్మాలను సేకరించడమేకాకవాటినిజాగ్రత్తపరిచేసౌకర్యాలు కూడా ఆ కేంద్రాలలో ఉండాలి. దీనివల్ల అవి చాలకిందు చేరేలాగా చెడిపోకుండా ఉంటాయన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానానికి

భారతీయుని ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 9

హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షులుగా పని చేసేందుకు డాక్టర్ నాగేంద్రసింగ్‌ను నియమించారు.

ఈ ఉన్నత పదవికి భారతీయుడు నియమింపబడటం యిదే ప్రథమం.

అంతర్జాతీయ న్యాయస్థానం శాశ్వత అధ్యక్షులు సెలవుపై వెళ్ళారు.

అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుని హోదాలో శ్రీ సింగ్ మనిలాలో జరిగిన రెండవ వారంలో జరిగే న్యాయమూర్తుల అంతర్జాతీయ మహాసభలో పాల్గొంటారు. న్యాయ స్థానం శాశ్వత ఉపాధ్యక్షులైన శ్రీ నాగేంద్రసింగ్ బహ్రయిన్ దేశానికి ఓటింగ్ ప్రకారం 1973 లో కొత్త న్యాయమూర్తిగా ఎన్నికయ్యారు.

సింగ్రౌలీలో ప్రథమ సూపర్ థర్మల్ ప్రాజెక్టుకు అనుమతి

కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 9

కేంద్ర రంగంలో సింగ్రౌలి ఉత్తర ప్రదేశ్‌లో ప్రథమ సూపర్ థర్మల్‌ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం అనుమతి అదించిందని, నేడు లోక్‌సభలో కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలియచేశారు.

కేంద్ర రంగంలో సూపర్ థర్మల్ స్టేషన్లు ఏర్పాటుచేయాలనేది ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగమని ఆయన అన్నారు.

సిద్ధాంత పరిశ్రమ స్వరూపాన్ని పునర్నిర్మించాలని నిర్ణయం జరిగిందని, విద్యుత్ఉత్పత్తిలో రాష్ట్రాలుచేసే కృషికి కేంద్రం రోన్నాదాలని, అదు సమయంలో నిర్ణయం చేయనని ఆయన అన్నారు.

ఈ అవ్యాల పాదన. దీనిలో సింగ్రౌలి. సూపర్ థర్మల్ కేంద్రం ఏర్పాటు నిర్ణయం ఎంతో ప్రాధాన్యతగల అంశమన్నారు.

మంత్రి పదవి బాధిత సహాయక నిధి

సహాయక కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు స్వచ్ఛంద సంస్థలు, మానవతా సంస్థలు తమ సంతు పాత్రను నిర్వర్తించవచ్చు !

వచ్చే మార్చి నాటికి దూరదర్శిని పూర్తి

హైదరాబాదు డిసెంబరు 9

హైదరాబాదు "దూరదర్శిని" వచ్చే సంవత్సరం మార్చి నుండి పని చేయటంప్రారంభిస్తుంది. 17 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలోగల 38 లక్షల మంది ప్రజల అవసరాలను ఇది తీరుస్తుందని దూరదర్శిని అధికారులు నేడిక్కడ చెప్పారు.

న్యూ మలకపేటలో అత్యాధునిక కొండల ప్రాంతంలో 3½ ఎకరాల స్థలంలో రు. 1½ కోట్ల వ్యయంతో ఇది నిర్మింపబడుతున్నది.

హైదరాబాదు, డిసెంబరు 9

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు పోరాటంలో అమరులైన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి చిహ్నంగా డిసెంబర్ 15 వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంతటా రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటిస్తారు.

వైద్య కళాశాల సీట్ల తగ్గింపు

— రాజమల్లు సమీక్ష

హైదరాబాద్, డిసెంబరు 9

దేశంలోని అన్ని వైద్య కళాశాలల్లో (అర్హతలు) విద్యార్థుల సంఖ్య తగ్గించాలని అఖిల భారత వైద్య మండలి చేసిన సూచన పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ అన్నారు.

రాష్ట్రంలోని ప్రతి మెడికల్ కాలేజీలో విద్యార్థుల సంఖ్యను 125 నుండి 100 కు తగ్గించాలని ప్రతిపాదన వచ్చింది. రాష్ట్రంలోని 8 వైద్య కళాశాలల్లో 1000 మంది ఉన్నారు.

జనాభా ప్రతిపదికపై ఒక వైద్యుడు పుంజలన్నది తన అభిప్రాయమన్నారు.

కుటుంబ నియంత్రణలో నిర్బంధం లేదు

కుటుంబ నియంత్రణ అవలంబించడంలో నిర్బంధ పథకాన్ని అమలుచేయడంలేదని చెప్పారు. ప్రజలే చాలా ఉత్సాహంగా ముందు కొస్తున్నారని సచివాలయంలో పత్రికల వారి ప్రశ్నలకు సమాధానంగా ఆయన చెప్పారు.

ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, హైదరాబాద్ జిల్లాల్లో మినహా అన్ని ప్రదేశాల్లో నిర్మించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ల కోసం పూర్తి అయినట్లు తెలిపారు.

రాష్ట్రం కోటా 8 లక్షలు మార్చి నాటికి పూర్తి కాగలదని శ్రీ రాజమల్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాయలసీమ ప్రాంతానికై కర్నూలులో వచ్చే ఏడాది మెడికల్ కాలేజీని ఏర్పాటు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.

నగరంలోని పొట్టి శ్రీరాములు జయశంకర్ హోమియోపతి మెడికల్ కాలేజీలను

విశాలాంధ్ర

1976 డిసెంబరు 10 శుక్రవారం

నష్టపోయిన రైతును ఆదుకోడంలో వాణిజ్య సహకార బ్యాంకుల పాత్ర

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది వరుసగా వచ్చిన తుఫాను మూలంగా కోస్తా ప్రాంతంలోనూ, సర్వాభావం వల్ల రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో కొన్నిచోట్ల ఏర్పడ్డ పరిస్థితుల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. పంటలకు కలిగిన నష్టమే కొన్ని వందల కోట్ల రూపాయలకు చేరుకోగా, యిళ్ళు కూలిపోయి, రోడ్లు తెగిపోయి, చెరువులు గండుపడి కలిగిన నష్టాల విషయమై వివరంగా సమాచారం సేకరించిన మీమ్మట గాని యింతిని లెక్కతేలదు. ఏదేమైనా ప్రకృతి ఉత్పాతాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఈ ఏడు దెబ్బతిన్నంతగా యింతకు ముందెన్నడూ జరగలేదని అధికార, అనధికార అంచనాలన్నీ సూచిస్తున్నాయి.

ఇంత పెద్దఎత్తున సంభవించిన విపత్తు నెదుర్కొని రైతులకు, వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ చేతివృత్తులవారికి ఊపిరి నిలుపుకొనేందు కవసరమైన తక్షణ చర్యలను కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం యిప్పటికే చేబట్టింది. శిస్తు రెమిషన్, ధాన్యం లెవీ రద్దు వగైరా నిర్ణయాలు ప్రకటించి తమ తమ ప్రాంతాల్లో సకలవిధ సహాయక చర్యలు చేబట్టేందుకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు యివ్వబడ్డాయి. దీనికి సంబంధించి రాష్ట్ర మంత్రులిరువురు వివిధ రకాల పనులకు గాను రూపొందించిన కార్యక్రమాలకు సుమారు రు. 42 కోట్లు అవసరం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రాథమిక అంచనాలపై ఆధారపడి రూపొందించిన కార్యక్రమం మాత్రమేనని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటించడాన్ని బట్టి అసలు నష్టం, అది పూడ్చడానికి తీసుకోవలసిన చర్య లివికాక యింకా వుంటాయనే భావించవచ్చు.

రాష్ట్రంలో జరిగిన నష్టాలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం సహాయం ఏమేమి సిఫారసు చేసే ఉన్నతాధికార బృందం మొకటి ఈ వారం రానున్నది. ఈ బృందం మన రాష్ట్రంలోనూ, తమిళనాడులో పర్యటించి సమర్పించే నివేదికలపై కేంద్రం రాష్ట్రానికి యివ్వగల సాయం మొత్తం ఆధారపడి వుంటుంది. ఈ లోగా ఖరీఫ్ పంటకు జరిగిన నష్టాల నుండి తేరుకొని రాబీ పంటకు సిద్ధపడేలా రైతులను సమాయత్తపరచే కృషిలో విలంబన జరగడానికి వీలులేదు. తరుణంలో విత్తనాలు, ఎరువులు, పెట్టుబడి తదితర వ్యవసాయోపకరణాల విషయంలో తోడ్పడేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సహకార సంస్థలు, వాణిజ్య బ్యాంకులు చర్యలు తీసుకోవలసి వుంది; యిందులో కొన్ని అప్పుడే ప్రారంభమైనాయి కూడా. చెల్లించవలసిన రుణాల వాయిదా, స్వల్పకాలిక రుణాలను మధ్యకాల రుణాలుగా మార్చడం మొదలైన వాటిపై నిర్ణయాలు వెల్లడి అయినాయి.

ఇదివరకు పంటకై చేసిన అప్పుల విషయంలో తిరిగి చెల్లింపులకు సంబంధించి వెసులుబాటు కల్గించడం ఒక అంశం కాగా ముందు కాలానికైనా మంచిరోజులొస్తాయన్న ఆశతో, విశ్వాసంతో రెండవ పంటకు రైతులను సన్నద్ధం చేయడానికి దోహదంచేసే చర్యలు రెండో అంశం. ఈ నాడు తెలుగు రైతులకు పై రెండు రకాలా తోడ్పడటం ప్రభుత్వ వాణిజ్య, సహకార బ్యాంకులన్నింటి తక్షణ విధిగా వుండాలి. రుణాల చెల్లింపుల వాయిదా అలాగే తిరిగి కొత్తగా రుణాలిచ్చేందుకు వీలుగా ఈ బ్యాంకులు వ్యవహరించేందు కవసరమైన నిబంధనలు నవరించి రిజర్వ్ బ్యాంక్ తగు ఆదేశాలు జారీ చేయవలసి వుంది. ఈ మేరకు యిటీవల బెంగుళూరులో జరిగిన దక్షిణ రాష్ట్రాల వాణిజ్య బ్యాంకుల ప్రతినిధుల సమావేశంలో పాలొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుభూతితో పరిశీలించి నిర్ణయాలు చేయగలమని కేంద్ర రెవిన్యూ, బ్యాంకింగ్ శాఖ మంత్రి శ్రీ ప్రణాబ్ కుమార్ ముఖర్జీ, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శ్రీ కె. ఆర్. పూరీ హామీ యివ్వడం హర్షదాయకం. సకాలంలో రైతులకు ఈ వెసులుబాటు వల్ల ఫలితాలు సమకూడేందుకు వీలుగా పై నిర్ణయాలు ప్రకటించాలని కోరుతున్నాం.

శ్రీ రాజశేఖరరెడ్డిచే 100 రిక్షాల పంపిణీ

గుంటూరు, డిసెంబర్ 9

నేడిక్కడ ఆర్ హైదరాబాదు యూనిసోయంలో అధికంగా వున్న రిక్షాలను పేద రిక్షావారికి పంపిణీ చేస్తూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ నల్లం రాజశేఖరరెడ్డి నిన్న యిక్కడ యువజన క్షేమ సమాచార సంస్థ సభ్యులను అంపజేశారు.

ఈ సందర్భంగా విద్యుత్ చేసిన తప్పు వారికి లంచ్ యూనియన్ కార్యదర్శి పద్మనాభం శ్రీ దాసరి నాగభూషణరావు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతి అర్థిక కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా అమలుజరపాలని అధికారుల సమక్షంలో రాష్ట్రప్రభుత్వం కమిటీ నిర్ణయిస్తే సహకరిస్తుంది. అని రాజులు, ప్రజా సంఘాల పక్షాన సంబంధాలున్నప్పుడే ప్రజాప్రతినిధులకు పరిశీలన ఆధించే అవకాశాలేర్పడతాయని శ్రీ రాజశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ తెలియజేశారు.

క్లబ్ మేనేజర్ శ్రీ కృష్ణమూర్తి ప్రసంగిస్తూ యువజనులు యువజన క్షేమ సమాచార సంస్థకు 3150 రిక్షాలు కొనుగోలుకు అందించిన ఆర్థిక సహకారం సత్ఫలితంగా చెప్పుకున్నారు. యువజన క్షేమ సమాచార సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుకు సహకరించి ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని మేము చూస్తాం అని చెప్పారు.

మెమెంటోలు తరగతుల ఆర్థిక సంస్థ అధ్యక్షులు శ్రీ నరసయ్యగారు, యువజన క్షేమ సమాచార సంస్థ కార్యదర్శి శ్రీ రామచంద్ర రావులుపాల్గొని ప్రసంగించారు.

కార్యక్రమానికి శ్రీ సూర్యం వందన సమర్పణతో ఉత్సవం ముగిసింది.

కరువు నివారణ చర్యలతోపాటు పారిశ్రామికాభివృద్ధి

అనంతపురంలో ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

అనంతపురం, డిసెంబరు 9

అనంతపురం జిల్లాలో దీర్ఘకాలిక కరువు నివారణ కార్యక్రమాలను చేపట్టటంతోపాటు ఖనిజ వనరులను ఉపయోగించుకుని పారిశ్రామికాభివృద్ధికి కూడ కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

డిసెంబర్ 4, 5 తేదీలలో జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి కరువు పరిస్థితులను పరిశీలించి శిస్తు రెమిషన్ యివ్వడం జరుగుతుందని, అప్పులు వసూలు వాయిదా చేయడం జరుగుటందని హామీ యిచ్చారు.

గుత్తిలో ముఖ్యమంత్రి 4 వ తేదీ ప్రొద్దున రాగానే జిల్లా అధికార్లు, కాంగ్రెసు నాయకులు, యువజన కాంగ్రెసు నాయకులు స్వాగతం చెప్పారు. అంతకు ముందుగానే మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ జల్లా సుబ్బారాయుడు, పునరావాస శాఖ మంత్రి శ్రీ పుట్టపర్తి లక్ష్మీదేవి వచ్చారు. ముఖ్యమంత్రితో పాటు రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య వచ్చారు.

ముఖ్యమంత్రి గుత్తిలో మాతనంగా నిర్మించబడిన అందమైన జనస్టేషన్‌కు ప్రారంభోత్సవంచేశారు. రవాణాశాఖ చైర్మన్ శ్రీ పి. నరసింగరావు, జనరల్ మేనేజర్ శ్రీ దుద్దం ప్రభాకరరావులు స్వాగతం పలికారు.

గుత్తినుంచి ముఖ్యమంత్రి తాడిపత్రి వద్ద కట్టబడుతున్న ఓడికుంట రిజర్వాయరును కాంక్రీటుతో పరిశీలించారు.

సుబ్బరాయసాగర్

ఈ రిజర్వాయరుకు మంత్రి శ్రీ జల్లా సుబ్బారాయుడు పేరిట సుబ్బరాయ సాగర్ అని నామకరణం చేశారు. చీఫ్ ఇంజనీరు స్వాగతం చెబుతూ ఈ రిజర్వాయరు తుంగభద్ర ఎగువ కాలువనుండివచ్చే నీరును నిల్వచేసి 20,000 ఎకరములకో రెండు పంటలు పండించడానికి తోడ్పడుతుందని అన్నారు. ఇందుకు రు. 61 లక్షలు ఖర్చు కాగలదన్నారు. 1977 జూలై నెలలో నీరు వదలబడుతుందన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ కరువునివారణకు యిటువంటి శాశ్వత పనులుచేపట్టాలని అన్నారు. తుంగభద్ర డెల్టా కాలువ, రెండవదశ పూర్తిచేయడానికి రెండు కోట్లు యివ్వగలనన్నారు. ఇంజనీర్ల కృషిని అభినందించారు.

పి. జి. సెంటర్‌లో

తర్వాత ముఖ్యమంత్రి అనంతపురం వచ్చారు. పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరులో నూతనంగా రు. 8 లక్షలు ఖర్చు పెట్టి నిర్మించబడిన లైబ్రరీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. పి. జి. సెంటరు డైరెక్టరు డా॥ శ్రీ దేవి న్యాగతం చెప్తూ ఇప్పుడున్న హాస్టల్ వసతి చాలదన్నారు. ఇంకా 200 మంది విద్యార్థులు హాస్టలు వసతి కోసరం కాచుకొని వున్నారన్నారు. వచ్చే సంవత్సరం మరిఅదనంగా 100 మందికి వసతి యేర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు 750 దెట్టును నాటి పోషిస్తున్నారని కాని నీటి వసతి లేనందున ఇబ్బందిగా వుందన్నారు. జిల్లా కలెక్టరు సహాయంతోక్షణిక దొవి. త్రవ్వించడం జరుగుతుందన్నారు. పి. జి. సెంటరు అనంతపురం పట్టణానికి దూరంగా వున్నందునను, ఇప్పుడున్న ఒక్క బస్సు చాలదన్నారు. అదనపు బస్సు అవసరమన్నారు.

పి. జి. సెంటరులో పనిచేస్తున్న సిబ్బందికి ఇంక్రిమెంటు చాలా అవసరంగా వుందన్నారు. అందుకు రు. 20 లక్షలు అవసరమున్నదన్నారు.

యు. జి. సి. వారు లైఫ్ సైన్సు బోధించుటకు రు 7 లక్షల గ్రాంటు యిచ్చారని వచ్చే సంవత్సరం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మిచ్చిన రు. 15 లక్షల గ్రాంటుతో మరి మూడు సబ్జెక్టులను బోధించడం జరుగుతుందన్నారు. ఎస్టుతం 800 మంది విద్యార్థులు విద్య నభ్యసించుతున్నారని, ఫలితాలు బాగా వున్నాయని తెలియజేశారు.

విద్యాశాఖామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పడబడిన మూడు పి. జి. సెంటర్లలోను రెండవ యూనివర్సిటీలుగా రూపొందడం జరిగిందని, అనంతపురం పి. జి. సెంటరు కూడా యూనివర్సిటీగా మారడం జరుగుతుందని, అంతవరకు (స్వయం పరిపాలనాధికారం) యివ్వడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ అనంతపురం పి. జి. సెంటరు అధికారిగా మహిళలకు అవకాశం యివ్వడం జరిగిందన్నారు. డా॥ అందుకు తగిన వ్యక్తి కాబట్టి శ్రీదేవికి అధికారం అప్పజెప్పామన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

ఇంజనీరింగ్ కాలేజీలో

తర్వాత ముఖ్యమంత్రి ఇంజనీరింగ్ కాలేజీలో నూతనంగా నిర్మించాల్సిన సైన్సు బ్లాకునకు శంకుస్థాపన చేశారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ యం. వి. రాజగోపాల్ స్వాగతం చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. రెడ్డి కేడెట్ సమర్పించారు.

సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ కాట్రం శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఎనిమిదో కూడా పుట్టగు నెన్నెలన్న సిద్ధాంతం ప్రకారం కాలేజీ విస్తరణకు నిధులు యివ్వడానికి సిద్ధపడ్డారన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ టెక్నికల్ యూనివర్సిటీ ఉన్నత ప్రమాణాలతో నడుస్తున్నందుకు సంతోషపడుతున్నానన్నారు. ప్రణాళిక ఖర్చు నలభైవేల రూపాయలు. ఇందులో 300 కోట్లు పెంచినందుకు ఉద్యోగవర్గాలు అధికమైనయన్నారు.

ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు పెరుగుతున్నప్పటికీ నిరుద్యోగ సమస్య తీర్చగల మన్నారు. కాబట్టి చదువు కొనెట్టుడే లవ్యాపకులు. విద్యార్థులు అత్యధికశ్రమ కలిగించి స్వయం ఉపాధికి పాటుపడేటట్లు చేయాలన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. రెడ్డి వందన సమర్పణ చేశారు.

మార్కెట్ యార్డు కార్యక్రమం

అత్యాత ముఖ్యమంత్రి రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్కెట్ ఫెడ్) వారిచే నిర్మించబడనున్న చేరువెంగనూరు కర్మాగారానికి శంకుస్థాపన చేశారు. సభకు మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ జల్లా సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు. మార్కెట్ చైర్మన్ శ్రీ జగపతిరావు రు. 150 లక్షలతో ఈ ఫ్యాక్టరీ నిర్మించబడుతున్న దన్నారు. మార్కెట్ ఫెడ్ వారిచే పెద్ద ఫ్యాక్టరీలు రాష్ట్రములో ఇదివరకే 9 నిర్మించబడినవని ఇది 10 వ ఫ్యాక్టరీ అన్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పటికి ఇదే పెద్దఫ్యాక్టరీ కాగలదన్నారు. రైతులు పండించే చీనుచెనగకు సరైనధర గిట్టుబాటు కాగలదన్నారు. ఈ ఫ్యాక్టరీకి మొదటిదశలో రు. 75 లక్షలు ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు.

శాసనసభ్యుడు శ్రీ అనంత వెంకటరెడ్డి మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తపరచారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాయలసీమ ముఖ్యంగా అనంతపురంజిల్లా పారిశ్రామికంగా అభివృద్ధికావడం అవసరమని అన్నారు.

వ్యవసాయరంగం పరిమితంగానే అభివృద్ధి కావడానికి అవకాశముంది కాబట్టి, వ్యావసాయిక ఉత్పత్తి సరళపై ఆధారపడిన పరిశ్రమలు యిక్కడ విరివిగావడం అవసరమన్నారు. అంతేకాదు యిక్కడి భూగర్భములోనున్న ఖనిజ సంపదను వినియోగించుకొని పరిశ్రమలు రావాలని అన్నారు.

ఇక్కడ లక్షల ఎకరాలలో వేరుశనగ పండించడం జరుగుతూవుండికాబట్టి ఈ వేరుశనగనూనె ఫ్యాక్టరీ రైతులకు ఉపయోగపడగలదన్నారు.

రు. 15,000 చెక్కు

శ్రీ జగపతిరావు తుఫాను మూలకంగా దెబ్బతిన్న ప్రాంతాల సహాయార్థం ముఖ్యమంత్రికి 15,000 రూపాయల చెక్కునూ అందజేశారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి కదిరిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వారిచే నిర్మించబడిన గిడ్డంగులకు సారంభోత్సవం చేశారు. సభకు చీఫ్‌విప్ శ్రీ అగిశం వీరప్ప అధ్యక్షత వహించారు. రుణపనులు కల్పించాలని, అన్‌స్టాండు నిర్మించాలని కోరారు.

శ్రీ వెంగళరావు మాట్లాడుతూ కరువు పరిస్థితి తనకు తెలుసునని, కాని స్వయంగా వచ్చి ప్రజలకు ధైర్యం చెప్పాలన్న తపనతో శ్రమతో పర్యటిస్తున్నానన్నారు. శిస్తురేమిషన్ యివ్వడం జరుగుతుంది. అప్పులు వాయిదా వేయడం జరుగుతుందన్నారు. మార్కెట్టు యార్డువల్ల రైతులకు సహాయం చేకూర్చి పెట్టాలన్నారు. "పంజాబ్, హర్యానాలవలె అభివృద్ధి చేయాలన్నారు. స్థలము చూస్తే కనిపిస్తాడు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు ముఖ్యమంత్రి హామీ

అనంతపురం జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ అర్. రంగన్న, శ్రీ వి. కె. రంగారెడ్డి, శ్రీ వి. దామోదరన్ శ్రీనివాసులు నాయకత్వాన విద్యార్థులు యీనెల 4 న అనంతపురం ట్రావెలర్స్ బంగ్లాలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకొని ఈ క్రింద పేర్కొన్న సమస్యలు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలు తెలియజేశారు.

1. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
2. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
3. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
4. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
5. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
6. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
7. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
8. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
9. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.
10. ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజు రద్దు చేయడం.

ఇవి కాకుండా ఇతర సమస్యలు కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వచ్చారు. ఆ సమస్యలు ఏమిటంటే

పరికోతల ద్వారా వ్యవసాయ కార్మిక నిధి

అద్దూరు, డిసెంబరు 9

నందిగామ తాలూకా దేవ్వాలపాలెంలో యిటీవల శ్రీయుతులు షేక్ సైదులు, ప్రత్తిపాటి కృష్ణారావు, షేక్ సయ్యద్, కొల్లా గొంజ వెంకటేశ్వరరావు, కోటు నరసయ్య మొగులూరి పరమేశ్, బాజిసాహెబ్ ప్రభృతుల నాయకత్వాన వ్యవసాయ కార్మికులు 1 ఎకరంవరికోతకోసి 25 మానికలధాన్యాన్ని వ్యవసాయ కార్మిక సంఘ నిధికి సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(విద్యుత్ శక్తి శాఖ)

ఇరిగేషన్ సర్కిల్ - శ్రీకాకుళం

ఎక్స్టెన్షన్ నోటిఫికేషన్

నెం. 32/76-77 తేది 25-11-1976

రిఫరెన్స్ : టెండరు నోటీసు నెం. 26/76-77 తేది 25.10.76 సమర్పించిన టెండర్లు

జనరల్ : 1. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్‌పై రెగ్యులేటర్ కమ్ సింగిల్ లైన్ బ్రిడ్జి పద్ధ మై. 10/+480 నిర్మాణం.

ఇఎమ్ : 2. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్ 18/4 మైలురాయి నుండి 17/6 మైల్ వరకు త్రవ్వకం.

1 మరియు 2 జనరల్‌లకు పై పేర్కొన్న ఈ కార్యాలయం టెండరు నోటీసు ఈ క్రింది సవరణ చేయబడింది.

(1) టెండర్ షెడ్యూళ్ళను దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 6-12-1976
(2) టెండరు షెడ్యూళ్ళ లభ్యతకు చివరి తేదీ 8-12-1976 నుండి 10-12-1976
(3) టెండర్లను స్వీకరించడానికి చివరి తేదీ సాయంత్రం 4 గంటలకు 15-12-1976
(4) టెండర్లు తెరిచే తేదీ సాయంత్రం 4.30 గంటలు 15-12-1976

టెండరు నోటీసులో పేర్కొన్న యితర అంశాలలో మార్పులేదు.

(సం) యస్. ప్రభాకరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఎస్. ఎస్. సి. డివిజన్ నెం.1,
త్రిపురాంతకం

DB/D1/1997M Dt-3.12.76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(విద్యుత్ శక్తి శాఖ)

ఇరిగేషన్ సర్కిల్ - శ్రీకాకుళం

ఎక్స్టెన్షన్ నోటిఫికేషన్

నెం. 32/76-77 తేది 25-11-1976

రిఫరెన్స్ : టెండరు నోటీసు నెం. 26/76-77 తేది 25.10.76 సమర్పించిన టెండర్లు

జనరల్ : 1. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్‌పై రెగ్యులేటర్ కమ్ సింగిల్ లైన్ బ్రిడ్జి పద్ధ మై. 10/+480 నిర్మాణం.

ఇఎమ్ : 2. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్ 18/4 మైలురాయి నుండి 17/6 మైల్ వరకు త్రవ్వకం.

1 మరియు 2 జనరల్‌లకు పై పేర్కొన్న ఈ కార్యాలయం టెండరు నోటీసు ఈ క్రింది సవరణ చేయబడింది.

(1) టెండర్ షెడ్యూళ్ళను దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 6-12-1976
(2) టెండరు షెడ్యూళ్ళ లభ్యతకు చివరి తేదీ 8-12-1976 నుండి 10-12-1976
(3) టెండర్లను స్వీకరించడానికి చివరి తేదీ సాయంత్రం 4 గంటలకు 15-12-1976
(4) టెండర్లు తెరిచే తేదీ సాయంత్రం 4.30 గంటలు 15-12-1976

టెండరు నోటీసులో పేర్కొన్న యితర అంశాలలో మార్పులేదు.

(సం) యస్. ప్రభాకరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఎస్. ఎస్. సి. డివిజన్ నెం.1,
త్రిపురాంతకం

DB/D1/1997M Dt-3.12.76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల విద్యుచ్ఛక్తి (ప్రాజెక్టు విభాగము. నాగార్జునసాగరు (ప్రాజెక్టు, జవహరుకాలువ, నాగార్జునసాగర కెనాల్స్ డివిజన్-1 త్రిపురాంతకము.

టెండరు నోటీసు నెం. 17/76-77కు సవరణ

పైన తెలిపిన ఈ ఆఫీసు టెండరు నోటీసు నెంబరు 17/76-77 పనులకు పిలిచిన టెండర్లు ఈ క్రింది విధంగా పొడిగించ చేయబడినవి.

1. టెండరు షెడ్యూళ్ళ సప్లయి కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు అఖరు తేదీ 1-12-76
2. టెండరు షెడ్యూళ్ల సప్లయి చేయు తేదీ 21-12-76 నుండి 28-12-76 సాయం త్రం గం. 5.00 వరకు
3. టెండర్లు స్వీకరించుటకు అఖరు తేదీ 30-12-76 సాయం త్రం 4.00 గంటలవరకు

టెండరు నోటీసుకు సంబంధించిన ఇతర షరతులలో ఏ విధమయిన మార్పులేదు.

(సం) యస్. ప్రభాకరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఎస్. ఎస్. సి. డివిజన్ నెం.1,
త్రిపురాంతకం

DB/D1/1997M Dt-3.12.76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(విద్యుత్ శక్తి శాఖ)

ఇరిగేషన్ సర్కిల్ - శ్రీకాకుళం

ఎక్స్టెన్షన్ నోటిఫికేషన్

నెం. 32/76-77 తేది 25-11-1976

రిఫరెన్స్ : టెండరు నోటీసు నెం. 26/76-77 తేది 25.10.76 సమర్పించిన టెండర్లు

జనరల్ : 1. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్‌పై రెగ్యులేటర్ కమ్ సింగిల్ లైన్ బ్రిడ్జి పద్ధ మై. 10/+480 నిర్మాణం.

ఇఎమ్ : 2. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్ 18/4 మైలురాయి నుండి 17/6 మైల్ వరకు త్రవ్వకం.

1 మరియు 2 జనరల్‌లకు పై పేర్కొన్న ఈ కార్యాలయం టెండరు నోటీసు ఈ క్రింది సవరణ చేయబడింది.

(1) టెండర్ షెడ్యూళ్ళను దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 6-12-1976
(2) టెండరు షెడ్యూళ్ళ లభ్యతకు చివరి తేదీ 8-12-1976 నుండి 10-12-1976
(3) టెండర్లను స్వీకరించడానికి చివరి తేదీ సాయంత్రం 4 గంటలకు 15-12-1976
(4) టెండర్లు తెరిచే తేదీ సాయంత్రం 4.30 గంటలు 15-12-1976

టెండరు నోటీసులో పేర్కొన్న యితర అంశాలలో మార్పులేదు.

(సం) యస్. ప్రభాకరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఎస్. ఎస్. సి. డివిజన్ నెం.1,
త్రిపురాంతకం

DB/D1/1997M Dt-3.12.76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(విద్యుత్ శక్తి శాఖ)

ఇరిగేషన్ సర్కిల్ - శ్రీకాకుళం

ఎక్స్టెన్షన్ నోటిఫికేషన్

నెం. 32/76-77 తేది 25-11-1976

రిఫరెన్స్ : టెండరు నోటీసు నెం. 26/76-77 తేది 25.10.76 సమర్పించిన టెండర్లు

జనరల్ : 1. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్‌పై రెగ్యులేటర్ కమ్ సింగిల్ లైన్ బ్రిడ్జి పద్ధ మై. 10/+480 నిర్మాణం.

ఇఎమ్ : 2. పంకజాక్ష ప్రాజెక్టు ఎడమ మెయిన్ కెనాల్ 18/4 మైలురాయి నుండి 17/6 మైల్ వరకు త్రవ్వకం.

1 మరియు 2 జనరల్‌లకు పై పేర్కొన్న ఈ కార్యాలయం టెండరు నోటీసు ఈ క్రింది సవరణ చేయబడింది.

(1) టెండర్ షెడ్యూళ్ళను దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 6-12-1976
(2) టెండరు షెడ్యూళ్ళ లభ్యతకు చివరి తేదీ 8-12-1976 నుండి 10-12-1976
(3) టెండర్లను స్వీకరించడానికి చివరి తేదీ సాయంత్రం 4 గంటలకు 15-12-1976
(4) టెండర్లు తెరిచే తేదీ సాయంత్రం 4.30 గంటలు 15-12-1976

టెండరు నోటీసులో పేర్కొన్న యితర అంశాలలో మార్పులేదు.

(సం) యస్. ప్రభాకరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఎస్. ఎస్. సి. డివిజన్ నెం.1,
త్రిపురాంతకం

DB/D1/1997M Dt-3.12.76.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు నెం. 17/76-77కు సవరణ

పైన తెలిపిన ఈ ఆఫీసు టెండరు నోటీసు నెంబరు 17/76-77 పనులకు పిలిచిన టెండర్లు ఈ క్రింది విధంగా పొడిగించ చేయబడినవి.

1. టెండరు షెడ్యూళ్ళ సప్లయి కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు అఖరు తేదీ 1-12-76
2. టెండరు షెడ్యూళ్ల సప్లయి చేయు తేదీ 21-12-76 నుండి 28-12-76 సాయం త్రం గం. 5.00 వరకు
3. టెండర్లు స్వీకరించుటకు అఖరు తేదీ 30-12-76 సాయం త్రం 4.00 గంటలవరకు

టెండరు నోటీసుకు సంబంధించిన ఇతర షరతులలో ఏ విధమయిన

తుపాన్‌కు గురైన కృష్ణాజిల్లా దివితాలూకాలో జరిగిన పంటనష్టాన్ని చూస్తున్న కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గసభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు, దివి తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ దోనేపూడి పత్రు ప్రభృతులు.

వరదలనుండి పంటల శాశ్వత రక్షణకు మురుగునీటిపారుదల బృహత్పథకాలు

తుపాన్‌కు గురైన ప్రాంతాలలో పర్యటించిన కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ రాజశేఖరరెడ్డి సూచన

విజయవాడ, డిసెంబర్ 8 చాకు.

తుపాన్, అతివృష్టి, ముంపుల నుండి రైతాంగానికిచ్చిన స్వల్పకాలిక ఋణాలు శాశ్వత రక్షణకై డెల్టా ప్రాంతాలలో లక్షల మధ్యకాలిక ఋణంగా మార్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అలాగేగిస్తు రెమిషన్, వాణిజ్యసంబంధాలపై పన్ను రెమిషన్ యివ్వాలి. రైతాంగానికి రక్షణ మరియు పాకర్యం కల్పించాలని కోరాడు.

బియ్యం ధర అప్పుడే కిలో రు. 2.8-30 వరకుఅమ్ముతున్నారు. పెరిగిన ధరలకు కొనలేక ప్రజలు ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు బాధపడ్తున్నారు చౌకధరపోలను విస్తారంగా ఏర్పాటు చేయాలని చెప్పారు.

మురుగు, నివారణ బృహత్పథకాలను చేపట్టడానికై ప్రజలు, ప్రజా సంఘాలు సహకరించడానికి వీలుగా వార్డువారీగుపులో సంప్రదించాలని శ్రీ రాజశేఖరరెడ్డి తెలియచేశారు.

ఒక ప్రాంతంలో కరువు మరొక ప్రాంతంలో తుపాన్ భీభత్సం జరిగి అపార నష్టానికి గురైన ఆంధ్ర రాష్ట్రానికి ఈ గడ్డు సమయంలో కేంద్ర ఏమిత్వం ఉదారంగా సహాయంచేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

13 న కాకినాడనుండి మూడు పట్టణాలకు నేడలే సర్వీసు

కాకినాడ- డిసెంబర్ 8

రంతి తపాలా శాఖ పౌరుల వారి సందర్భంగా ఈనెల 13 వ తేదీ 6 గంటలనుండి కాకినాడ ఇంటర్‌సిటీ డివిజన్ మూడు నగరాలలో నోటీసు సర్వీసు ఏర్పాటును చేపడుతుంది. అని కాకినాడనుండి విజయవాడకు, కాకినాడ నుండి విశాఖపట్నానికి, కాకినాడ నుండి పెద్దాపురం

పై మూడు కేంద్రాలకు కాకినాడ పోస్టుఆఫీసు కౌంటర్ చెయ్యాలంటే మొదట 187 నంబర్ రిజిస్ట్రేషన్ వారికి అవసరమైన సంచులు డయిల్ తెయ్యాలి

అమలాపురం నుండి రాజమండ్రికి చెయ్యాలంటే నోటీసు సర్వీసు బుకింగ్ ద్వారా సంప్రదించి చేసుకోవచ్చు.

నెంబర్ కార్డు మూతమై ఉంటే చేయడానికి వీలవుతుంది. వాటిని అక్షరాంక కార్డుగా మార్చేస్తారు.

శ్రీఅభ్యంకర్ మృతిపై ఇతర రాష్ట్రాల పోలీసుల గాలింపు

మహారాష్ట్ర అసెంబ్లీలో శ్రీ వాల్వి వివరణ

నాగపూర్, డిసెంబర్ 8

పూనాలో ధనవంతులు వి ఎస్ సి ప్రాంతంలో డిసెంబరు 1 వ తేదీన ప్రముఖ సంస్కృత పండితులు మహామహోపాధ్యాయ కాశీనాథశాస్త్రి అభ్యంకర్ అయన కుటుంబసభ్యులు ముగ్గురు, వని అమ్మాయిని హత్య చేసిన వారి కొరకు యితర రాష్ట్రాల పోలీసులు కూడా అప్రమత్తతగా గాలిస్తున్నారు.

మహారాష్ట్ర అసెంబ్లీలో (పి డబ్ల్యు డి.) సభ్యులు శ్రీ కె. యస్. ధోండ్ ప్రవేశపెట్టిన సాంఘిక తీర్మానానికి హోం శాఖ మంత్రి శ్రీ ఆర్ పి వాల్వి సమాధానమిస్తూ పై విషయం తెలిపారు.

ప్రభుత్వ యంత్రాంగమంతా నిశ్శబ్దంగా ఉన్న పట్టుకోవడంలో చేతనయినంత చేయడం ప్రయత్నిస్తుందని, త్వరలో వారు పట్టుబడతారని ఆయన శెలవిచ్చారు.

మూలమ్మదిగా జరిగిన ఈ హత్యల పూర్తి వివరాలను శ్రీ వాల్వి తెలుపుతూ, నిందితులు ప్రతి గదిని వసతిలిచారని తుపాకి పేలినట్లు తీగలను కూడా తెంపి వేశారని చెప్పారు.

కలువుమన ఆభరణాలు ట్రాన్సిస్టర్, టేప్ రికార్డరు. చేతి గడియారాలు, జైన్ పిన్, రు. 28 వేలనగదు కనిపించడంలేదని పోలీసులు తెలిపారు.

శ్రీ కాశీనాథశాస్త్రి నతిమణి కిరీటంపై నున్న నగిలు, మంగళసూత్రంకూడా దొంగిలించాడు.

డి. ఎం. కె. రు రాజీనామా

పుదుచ్చేరి, డిసెంబరు 8

పుదుచ్చేరి శాసనసభ బాలి సభ్యులు శ్రీ సి. ఎం అబ్రాహ్ నేడు డి ఎం.కెకు రాజీనామా చేశారు.

ఒరిస్సా రాజకీయ పరిస్థితి

భువనేశ్వర్ డిసెంబరు 8.

ఒరిస్సాలో తాజా రాజకీయ పరిస్థితి ప్రధాని శ్రీమతి గాంధీకి వివరించిన అనంతరం కేంద్ర డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ జానకిబల్లభ్ పట్నాయక్ నేటి సాయంత్రం ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఒరిస్సా శాసన సభ మూడు రోజుల ప్రత్యేక సమావేశం ముగిసిన అనంతరం అడుగవలసిన కాంగ్రెస్ శాసన సభ పార్టీ సమావేశం నాయినా పడింది.

ఇది ఇలా వుండగా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చింతామణి జానాలు రేపు ఇక్కడ ప్రసంగించవలసిన బహిరంగసభను విరమించుకున్నట్లు శ్రీ నాయర్ తెలిపాడు.

విదేశాలలోని భారతీయుల చెల్లింపులు

శ్రీ ఓం మెహతా వివరణ

మద్రాసు, డిసెంబరు 8

విదేశాలలోని భారతీయులు తమ సంపత్తి రం ప్రత్యక్ష మార్గాల ద్వారా చేసే విదేశీ మారక ద్రవ్య చెల్లింపులు రు. 1600 కోట్లు దాటవచ్చని కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా నేడిక్కడ చెప్పారు. ఈ చెల్లింపులు రు. 600 కోట్లు వుంటాయని రాబడి అందనా వేయబడింది,

ఈ సంవత్సరం ఈ చెల్లింపులు జరుగుతున్న పోగా మిగిలిన తగ్గుదల పైమేరకు పెట్టాలని కలిగించని అన్నారు.

ఈ సంవత్సరం మొదటి 9 మాసాలలో ఈ చెల్లింపులు 1128 కోట్ల మేరకు జరిగాయని, 1975 సంవత్సరం మొత్తంలో ఈ చెల్లింపులు రు. 1053 కోట్లు మాత్రమేనని ఆయన చెప్పాడు.

పరోక్షపద్ధతులు పని చేయకుండా చూడటమే ఈ చెల్లింపుల పెరుగుదలకు ప్రధాన కారణమన్నారు,

తన మంత్రిత్వశాఖ కింద గల రెవెన్యూ నిమా శాఖ, యాక్ట్ పార్లమెంట్ డైరెక్టరేట్ సి. బి. ఐ లపని తీరు సంతృప్తికరంగా వున్నట్లు సమీక్షలో వెల్లడైందని చెప్పారు.

యూనిపోర్టు మెంట్ డైరెక్టోరేట్ ఎనిమిది రకాల అక్రమం కలిగివుందని, దక్షిణ మండలంలో విదేశీ బ్యాంకులలో అక్రమ అకౌంట్లు కలిగి వున్న భారతీయులు సంబంధించి 270 కేసులను ఈ శాఖ పట్టి పనిచేస్తు తెలిపారు.

తమిళనాడు 114 కేసులు, (రు. 16 లక్షలు, కేరళలో 48 కేసులు (రు. 11.5 లక్షలు) ఆంధ్రప్రదేశ్‌లో 41 కేసులు రు 21 లక్షలు) కర్ణాటకలో 12 కేసులు (రు 37 లక్షలు) పట్టి పేరుబడినవన్నారు.

విదేశీ బ్యాంకులలో అక్రమ అకౌంట్లు కలిగివున్న వారికి సంబంధించి మరి కొంత సమాచారం ఈ శాఖ వద్ద వుందని, త్వరలో కేసులనుమోదుచేస్తుందని అడుగవెప్పాడు.

దేశంలో నివశిస్తున్న భారతీయులు విదేశీ బ్యాంకులలో అకౌంట్లు కలిగి వుండటానికి సంబంధించిన సమాచారం బాగా అందుతున్నదని, దీనిని గురించి తెలియక కొందరు ఈ అకౌంట్స్ కలిగి వుండాలనుకుని తెలిపాడు.

ఇటువంటి వారు ఆ అకౌంట్సు రద్దు చేసి ఈ సంవత్సరాంతంలోగా ఆ మొత్తాలను మళ్లించవలసిందిగా కోరారు.

జమ్మూ-కాశ్మీర్ రాజధానిగా మిని పట్టణం

దోడా, డిసెంబరు 8

ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చేరువకు తీసుకు వెళ్ళాలన్న ప్రభుత్వ పథకంలో భాగంగా నేటినుండి మూడు రోజులపాటు దోడా అనే మిని పట్టణం జమ్మూ కాశ్మీర్ రాజధాని నగరంగా వ్యవహరిస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా, అయన మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ కార్యదర్శులు, సమీప శాఖల అధికారులు నేటినుండి రోజులపాటు దోడా పరిసరాలలో గడుపుతారు.

మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 50 మంది ఈ పట్టణంలోకి రాజధానిని దాదాపు 10 చోట్ల మంది ప్రజలు తరలివచ్చారు.

డి. ఎ. తగ్గింపుకు కేరళ అధికార పార్టీల విముఖత

తిరువనంతపురం, డిసెంబరు 8

జీవనవ్యయ సూచిక తగ్గినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ కరువు భత్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోరాదని కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వం సంతాన కమిటి నేడు ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

ఈ విషయమై చర్చ జరిగిన అనంతరమే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఈ కమిటి కన్వీనరు కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి ఉపాధ్యక్షులు శ్రీ యస్. వరదరాజన్ నాయర్ నేడు ఎర్రకల వారికి తెలియజేశాడు.

వచ్చే ఏడు సారా దుకాణాల వేలం సమయంలో పాతవాటిలవద్ద, మతసంస్థలవద్ద దుకాణాలు అనుమతించరాదని కమిటి సూచించింది. విద్యార్థులలో మద్యం సేవించే అలవాటును నిలుపు చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కమిటీ కోరింది.

కింద స్థాయినుండి ఐక్య సంఘటన ప్రభుత్వం సహకరించుతోవడానికి, పటిష్టపరంగా కావడానికి చేపట్టే చర్యలను సూచించడానికి 8 మంది సభ్యులుగల సబ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు శ్రీ నాయర్ తెలిపాడు.

మానసిక వ్యాధులకు గురైన వారికి జాతీయ నిధి

న్యూఢిల్లీ, డిసెంబరు 8

మానసికంగా దెబ్బతిన్న వారి కొరకు ఏర్పాటు చేసిన జాతీయ నిధికి నేడు ప్రధాని శ్రీమతి గాంధీ ప్రతిమంగా విరాళాన్ని అందచేశారు.

నేటి ఉదయం ఏర్పాటుచేసిన ఉత్సవంలో మానసిక వ్యాధులకు గురయినవారి సంక్షేమ ఫెడరేషన్ అధ్యక్షురాలు శ్రీమతి వాసంతి పాండుకి శ్రీమతి గాంధీ 5 వేల రూపాయల చెక్కును అందచేశారు.

మానసికంగా దెబ్బతిన్న వారి కొరకు నేడు దేశవ్యాప్తంగా జాతీయ దినోత్సవాన్ని పాటించారు.

బరోడా డైనమైట్ కేసు విచారణ మార్పుకు తిరస్కృతి

అహ్మదాబాద్, డిసెంబరు 8

బరోడా డైనమైట్ కేసు నిందితుల విచారణను ఢిల్లీ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు నుండి బరోడా కోర్టుకు మార్చాలనే అభ్యర్థనను గుజరాత్ హైకోర్టు నేడు కొట్టి వేసింది.

ఆ విషయం కేసు సు హార్సేందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 156 సెక్షన్ ది. క్రింద కోర్టుకు అధికారం లేదని న్యాయమూర్తి పేర్కొన్నాడు.

వాల్డీమ్ తిరిగి ఎన్నిక

ఐ రా స ప్రధాన కార్యదర్శిగా

ఐ. రా. స., డిసెంబరు 8

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి పదవికి కర్ట్ వాల్డీమ్ తిరిగి ఎన్నికయ్యాడు. అయన మరో అయిదు సంవత్సరాలపాటు ఆ పదవిలో వుంటాడు.

భద్రతా సంఘం ఏకగ్రీవంగా చేసిన



సిఫారసు మేరకు 146 మంది సభ్యులుగల జనరల్ అసెంబ్లీ వాల్డీమ్ నామినేషన్‌ను ధృవీకరించింది.

ఐక్యరాజ్యసమితి ఉద్యోగి స్థానంలో 1971 లో వాల్డీమ్ ఐరాస ప్రధాన కార్యదర్శి అయ్యాడు 1981 వరకు ఆయన కొనసాగుతాడు.

పూపో రెండవ భార్యకు పీపుల్స్‌డైలీ జోహార్లు

పెకింగ్, డిసెంబర్ 8

1931 లో షాంగైలో పైవ్యాలు ఉరితీసిన మావోసేటుంగ్ రెండవ భార్య యాంగ్ కాయిషు పీపుల్సుడైలీ నేడు జోహార్లర్పించింది.

యాంగ్ విప్లవ కార్యక్రమాలు ప్రజలకు ఇటీవల కాలంలో తెలియక పోవటానికి మావో నలుగవ భార్య చియాంగ్‌చింగ్ వారణాసి ఫ్రక్రియ విమర్శించింది. యాంగ్ జీవిత చరిత్ర ప్రచారాన్ని చియాంగ్‌చింగ్ నిషేధించిందని పత్రిక తెలిపింది

యాంగ్ జీవిత చరిత్రను గురించి ఒక పుస్తకానికి ఒక పేజీనిండా పెద్ద వ్యాసం రాశాడు. యాంగ్ పునరిక్షణ కమిటీ వ్యక్తంచేస్తూ మావో రాసిన గేయం ప్రకారం కూడా ప్రచురించారు

యాంగ్ 46 వ వర్ధంతిసభ సందర్భంగా సెంట్రల్ పైలాని అమె సమాధి వద్దకు 4 వేలమంది ప్రజలు తమ్మాలని కమ్యూనిస్టు ఉద్యమ మొదటి రోజుల్లో అమె నిర్వహించిన పాత్రకు జోహార్లర్పించారని పత్రిక తెలిపింది.

క్రీడారంగం

మంకడ్‌స్థానే ప్రసన్నకు స్థానం

అహ్మదాబాద్, డిసెంబర్ 8

బారత్-యం.సి.సి అమధ్య ఢిల్లీలో డిసెంబర్ 17 న ప్రారంభమయ్యే మొదటి క్రికెట్ టెస్టులో వాల్గానే 14 మంది అటగాళ్ళ జాబితాలోనుండి అశోక్ మంకడ్‌ను తొలగించి ప్రసన్నను చేర్చారు.

న్యూజిలాండ్‌పై జరిగిన ఆఖరిటెస్టులో పాల్గొన్న భారతజట్టును సంబంధించి యీ ఒక్క మార్పునే చేశారు. పోటీలో పాల్గొనే 11 మందిని టెస్టుపోటీ ప్రారంభమయ్యే ఉదయం ఎన్నికచేస్తారు.

సెలెక్షన్‌బోర్డు ఎంపికచేసిన వారిలో వేడి, గవాస్కర్, గైక్వాడ్, విశ్వనాథ్, వెంకట్రాఘవన్, బ్రిజేష్ పటేల్, చంద్రశేఖర్, కిర్మాణి, వికెట్ కీపర్) గ్రేవీ, మదన్‌లాల్, పార్థసారథిశర్మ, ప్రసన్న, రాకేష్ రెడ్డి వికెట్ కీపర్) హెచింగర్ అమర్‌నాథ్‌లున్నారు.

న్యూజిలాండ్ కెప్టెన్ వ్యాఖ్యల ఖండన

అహ్మదాబాద్, డిసెంబరు 8

న్యూజిలాండ్ కెప్టెన్ గ్లెన్ టర్నర్ స్వదేశం తిరిగి వెళ్ళిన తర్వాత భారతీయ యంపైర్లపై చేసిన వ్యాఖ్యలు వివాదకర మయినవని భారత్ క్రికెట్ కంట్రోల్ అధ్యక్షులు శ్రీ గులాం అహ్మద్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో పేర్కొన్నాడు.

భారతీయ యంపైర్లు సరిగా నిర్ణయాలు చేయలేదని, వారి నిర్ణయాలు అక్రమంగా వున్నాయంటూ టర్నర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ భారతీయ యంపైర్లు పోటీలు జరుగుతంత కాలం చాల సక్రమంగా వ్యవహరించారని తెలిపారు.

అట స్థలంలో న్యూజిలాండ్ సభ్యులు చేసిన దాడులను ఖండిస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో యిలువంటి వాటికి స్థానం లేదని అన్నారు. న్యూజిలాండ్‌లు సభ్యులు ఔట్ అయినప్పుడు వారు అట స్థలం వదిలిపెట్టక నిర్ణయాన్ని మార్చవలసిందిగా కోరారని, అంతర్జాతీయ క్రికెట్‌లో ఇటువంటి వాటిని అనుమతించరాదని తెలిపారు.

రడపు బాలికలకు ద్వితీయ స్థానం

గత నెల 26-28 తేదీల మధ్య మహబూబ్‌నగర్‌వద్ద జరిగిన రాష్ట్రస్థాయి గ్రామీణ అటల పోటీలలో కడప బాలికల జట్టు రన్నర్స్ బహుమతిని గెలుచుకున్నారు.

హైదరాబాదులో రాష్ట్ర స్థాయి గ్రామీణ క్రీడా తనిఖీకి కడపజిల్లాకు చెందిన ఐదు గురు బాలికలు సులోచన, మంజుల, జ్యోతి, అమరావతి, వి. నర్మదలతల ఎన్నికయ్యారు. వీరు కొల్హాపూర్‌లో జరిగే అఖిల భారత గ్రామీణ అటల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారు.

నవంబరు 6, 7 తేదీలలో ఖమ్మంలో నిర్వహించిన అంతర్జాతీ యోత్సవాల పోటీల్లో సులోచన, నరోజ రాష్ట్ర జట్టుకు ఎన్నికయ్యారు. నవంబరు 19-23 తేదీల మధ్య ఢిల్లీలో జరిగిన అఖిలభారత పోటీల్లో నరోజ పాల్గొన్నారు.

షటిల్ పోటీలు

కర్నూలు జిల్లాస్థాయిలోను, రాయలసీమ స్థాయిలోను షటిల్ బాడ్మింటన్ పోటీలు జనవరి 1-7 తేదీలమధ్య కర్నూలులో జరుగుతాయి.

కర్నూలు ఛాంపియన్‌షిప్ పోటీలు జనవరి 1-3 తేదీలమధ్యరాయలసీమబాడ్మింటన్ పోటీలు జనవరి 4-7 తేదీలమధ్య నిర్వహిస్తారు.

పోటీలలో పాల్గొనదలచిన వారు తమ ఎంట్రీలను డిసెంబరు 18 వ తేదీలోగా ప్రవేశరుసుంతోసహా పంపించాలి. ఎంట్రీలను శ్రీ. డి. నాగలక్ష్మిరెడ్డి, అడ్వొకేట్, అర్జున్ వైశింగ్ సెక్రటరి, 43/142 ఎ, నరసింహారావుపేట, కర్నూలు.518004 కు పంపాలి.

ఇల్లెందులో ఆటల పోటీలు

ఖమ్మంజిల్లాఇల్లెందులో డిసెంబర్ 3 వ తేదీనుండి మూడు రోజులపాటు తాలూకా స్థాయి ఆటల పోటీలు జరిగాయి.

పోటీలు ముగింపు సందర్భంగా పారెస్టు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ పి. యస్. రావు అధ్యక్షతన జరిగిన సభలో శాసనసభ్యులు సభ్యులు శ్రీ కొప్పుల వెంకటేశ్వరరావు విజేతలకు బహుమతులిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ కె.ఆర్. శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

ఈ పోటీలలో 12 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆటల పోటీలు కన్వీనర్‌గా శ్రీ కోటారెడ్డి వ్యవహరించారు.

కమ్యూనిస్టుపార్టీపై ఆరోపణలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9

కాంగ్రెసుపార్టీ వ్యవహారాలలో కమ్యూనిస్టుపార్టీ జోక్యం చేసుకుంటున్నదని ఆరోపిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు నిన్న ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెసుపార్టీలో అభివృద్ధి నిరోధక ముఠా పున్నవనంటూ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు చేసిన ప్రకటనతమ పార్టీ వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమేనని, అటువంటి ప్రయత్నాలు విఫలమవుతాయని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలో జోక్యం చేసుకునే ప్రయత్నం కమ్యూనిస్టుపార్టీ తనసమన్న"పరిమితత్వ"నిరూపణ చేసుకోవడమేనని వారు పేర్కొన్నారు.

కమ్యూనిస్టుపార్టీయే నియంతృత్వసంస్థ, అభివృద్ధి నిరోధక ముఠా మినహా మరొకటి కానిదని వారు తమ ప్రకటనలో ఆరోపించారు.

ప్రకటనపై సంతకాలు చేసిన సభ్యులలో శ్రీ కుంవర్ దిగ్విజయ్‌సింగ్(మధ్యప్రదేశ్) శ్రీ అజీత్ జోగి (ఉత్తర ప్రదేశ్) బేగంషమీమా సుల్తాన్ (మధ్యప్రదేశ్) జుల్ఫికర్‌అలీఖాన్ (ఉత్తర ప్రదేశ్, శ్రీ హరిసింగ్‌లున్నారు.

వారి ప్రకటనలో యిలా పేర్కొన్నారు.

అఖిల కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు పదే పదే కాంగ్రెస్ పార్టీ కోలిపోవున్న అభివృద్ధి నిరోధక ముఠా గురించి పత్రికా స్థానాలు నియంతృత్వపార్టీ అభివృద్ధిరోధక ముఠామినహామరొకటి కాని పార్టీ ప్రధాన కార్యదర్శిగా వున్న వ్యక్తి నుండి ఇటువంటి ప్రకటనరావడం ఆశ్చర్యకరమైన విషయం

ప్రజాస్వామ్యం, సోషలిజం పట్ల విశ్వాసం గల ప్రజా వుపాధి గలిగినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. సూతన ఆలోచనలకు, భావాలకు స్థానం కల్పించాలనటంలో మాకు విశ్వాసం వున్నది.

శ్రీ రావు చిన్న ముఠా ప్రజాస్వామ్యమంటే ప్రజల పుణ్యక్షేత్రం నోటి మాటలు చెప్పుకున్నారు. సోషలిజం అనే మాటను ప్రస్తావించి వచ్చారు. అయితే అదరణలో వారికి యీ రెండిటిపట్ల విశ్వాసం లేదు. వారి వారి సామాన్య మానవుని ప్రయోజనాల కొరకు ఎన్నడూ నిలబడేదు సామాన్య మానవుడు అంటే వారి దృష్టిలో కేవలం పార్టీ సభ్యులయితే మినహా.

కాంగ్రెసు పార్టీ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకునే బదులు నిర్మాణాత్మక పని చేసేందుకు, చిత్తశుద్ధితో పేద అంతాల కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు సహాయం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ తన పరిమిత శక్తిని ఉపయోగిస్తే మేము హర్షిస్తాము.

కాంగ్రెసు పార్టీ వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలనే ఆయన ఎదయాలు ఫలవంతమవక తప్పదని, అటువంటి ప్రయత్నం తమ పార్టీచున్న పరిమిత శక్తిని వృధాచేసుకోవడమేనని మేము చెప్పదలచుకున్నాం.

జానుతెనుగు గీతాలకు జీవం పోసిన మంచి సంగీత దర్శకులు 'మన పెండ్యాల'

చలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంగా జరిగిన సన్మానం, 'సంగీత విభావరి' సంరంభంలో 'సంగీత సామ్రాట్' బిరుదు ప్రదానం

గుంటూరు, డిసెంబరు 8

జానుతెనుగు గీతాలకు జీవంపోసిన ప్రఖ్యాత సంగీత దర్శకులు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు చలనచిత్ర జీవిత రజతోత్సవ సభ అయన నూరు చిత్రాలు పూర్తి చేసిన సభ సందర్భంలో యిక్కడ ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులమధ్య, పేరొందిన గాయనీ గాయనీ గాయకులమధ్య, ప్రముఖుల మధ్య పెద్ద సంరంభంగా జరిగింది.

తెలుగు సినీ సంగీత నాదాలన్నీ ఏకమై వచ్చి ప్రేక్షకులను సంగీత నదులో ముంచేస్తున్న యీ ఉత్సవంలో 'మన పెండ్యాల'ను "సంగీత సామ్రాట్" బిరుదుతో గౌరవించారు.

శ్రీ నాగార్జున కల్చరల్ అసోసియేషన్ లక్ష్యాలను పురస్కరించుకుని శ్రీ చేకూరి కృష్ణమూర్తి పౌరాణిక కళాసమితి రంగసంగం తోరణాలతో రమణీయంగా అలంకరించబడిన సభాస్థలిలో ఎంతో వైభవముగా జరిగింది.

ఈ సంవత్సరంలో మద్రాసునుంచి ప్రముఖ సినిమా దర్శకనిర్మాతలు, కె. ఎస్. ప్రకాశరావు, అనుపమాతిలక్, సుప్రసిద్ధనటులు శ్రీయుతులు సినారె, ఆదుర్తి, శ్రీమతి రామలక్ష్మి అదుర్తి, కొసరాజు రాఘవయ్య చౌదరి, సంగీత దర్శకులు శ్రీయుతులు యస్. రాజేశ్వరరావు, కె. వి. మహాదేవన్, తాత మనవడు రాజారావు, సినీనటి దక్షిణామూర్తి, యస్. హనుమంతరావు, మాస్టర్ వేణు, రిచర్డ్‌నాయుడు, సి. హెచ్. రామారావు, రాజన్ నాగేంద్ర, కె వెంకటేష్, చక్రపాణి మున్నగువారు అనుమించారు.

సుప్రసిద్ధ గాయని, గాయకులు శ్రీపతి సి. సుశీల, యస్. జానకి, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. లీల, పిఠాపురి పద్మ, నటి పుష్పలత ప్రభృతులు, శ్రీ ఎ. పి. కె. రంగారావు కూడా పాల్గొన్నారు.

సభకు దిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. వి. సి. నాయుడు అధ్యక్షత వహించారు

రాష్ట్ర ప్రభుత్వ అధికార భాషా సంఘపు

శ్రీ పి. రంగారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ సంగీతం సినిమాలలో కథ నుంచి విడివడి రానంతగా పెనవేసుకొని పోయిందనుకుంటే మంచి సంగీత దర్శకులను ప్రేక్షకుల ఇష్టపడుచున్నారని, అటువంటి మంచి సంగీత దర్శకులలో శ్రీ పెండ్యాల ఒకరని శ్రీ రంగారెడ్డి ప్రశంసించారు.

శ్రీ రంగారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ జానపద, శాస్త్రీయ సంగీతాల మేళవింపుతో శ్రీ పెండ్యాల 100 చిత్రాలలో రమణీయ పాటలు పలికించి సంగీత దర్శకులకు ఒక ప్రత్యేక విశేషాలను ప్రదర్శించారన్నారు.

ఇటీవలి అధిక వర్షాలు, తుపానులు వలితంగా రాష్ట్రం నేడు దుర్భిక్ష పరిస్థితిలో వున్నదని, ముఖ్యమంత్రి నిధికి నిధులు కావాలనుకుని ప్రదర్శనం ద్వారా నిధులు సేకరించాలని మంత్రి శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు

5 వేలు విరాళం

అనంతరం శ్రీ నాగార్జున కల్చరల్ సెంటర్ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 వేల రూపాయలవిరాళాన్ని మంత్రి శ్రీ రంగారెడ్డికి అందచేశారు.

సంగీత సామ్రాట్ బిరుదు

అనంతరం మంత్రి శ్రీ రంగారెడ్డి శ్రీ పెండ్యాలకు నాగార్జున కల్చరల్ సెంటర్ తరపున సూతన వస్త్రాలు, బంగారు గొలుసు బహూకరించి, సంగీత సామ్రాట్ అను బిరుదును ప్రదానం చేశారు.

శ్రీయుత పెండ్యాలకు సూత్రధారి శ్రీ సూతన పద్మశ్రీలు బహూకరించారు.

ఈ ఉత్సవంలో పాల్గొన్న కళాకారులను జేసిన కళా బాబులు శ్రీ కె. వి. కె. రావులు దక్షిణ సుల్తాన్ బజార్ కంపెనీవారు అందచేశారు మైమరపించేలా సన్మాన సభ ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది.

ఉత్సవ సూపర్ కమిటీ కన్వీనర్ శ్రీ తి. రమణారావు సందేశాలను తదితరాలు.

ఈ సందర్భంలో శ్రీ పెండ్యాల జీవిత విశేషాలను వారి ప్రతిభా పాటవాలను తెలియ పెట్టారు.

సభ చేయు సావనీరును నాగార్జున విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ ఇ సర్ వి. బాలయ్య ఆవిష్కరించారు.

సన్మాన పత్రాన్ని శ్రీ ఏ లూకపాటి అనంతరామయ్య చదివారు. శ్రీ రామబ్రహ్మం తదితరులు.

సంగీత విభావరి

అనంతరం జరిగిన సంగీత విభావరిలో సంగీత దర్శకులు తాము కూర్చిన సమకూర్చి ప్రదానం చేసిన సినిమా పాటలనుపాడి ప్రేక్షకులకు ఆనందపరచారు.

ఈ సంగీత విభావరిలో శ్రీ పెండ్యాల సంగీతం సమకూర్చిన మనసు మాంగల్యం లోని ఈ భువనేశ్వరి సుశీల రామకృష్ణలు పాడారు.

శ్రీ రాజేశ్వరరావు సారథ్యంలో శ్రీమతి సుశీల 'పాడెను నీవమమే గోపాల' శ్రీమతి ఎస్ జానకి 'పాడెను నీవమమే గోపాల' తోడూ దొంగ చిత్రంలోని 'కాందిశీకుడి వినివిని' యల్. ఆర్ ఈశ్వరి పాడిన లేరా నిరాశ పొందకు నేను స్వయంగానైనా వాయిస్తూంటే ఎదవాక వచ్చింది మున్నగు పాటలు ప్రేక్షకులను పులకింప లూగినవి

శ్రీ సి. నారాయణరెడ్డి వ్యాఖ్యానం గీతాలకు, సంగీతాలకు సూతన అందాలుతెచ్చి పెట్టింది.

న్యూఢిల్లీ, డిసెంబరు 9

కలకత్తాలో రక్షణశాఖ ఆధ్వర్యంకింద వున్న గార్డెన్‌రీచ్ వర్క్‌షాప్స్ 28 వేల టన్నుల నౌకల నిర్మాణం ప్రారంభించింది. స్వయంగా రూపొందించిన డి జైన్‌తో నిర్మించే ఈ నౌకలో 90 శాతం స్వదేశీ పరికరాలున్నాయి.

స్మగ్లర్ల ఆచూకీ తెలిపితే బహుమతులు ; కేంద్ర ప్రభుత్వంచే పథకం రూపకల్పన

న్యూఢిల్లీ, డిసెంబరు 7

స్మగ్లర్ల అడ్డాలు, వారి క్రింద పనిచేసే వ్యక్తులు, విదేశీమారక ద్రవ్యం చట్టం ఉల్లంఘన దారుల ఆచూకీ తెలిపే వారికి బహుమతులిచ్చే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

ఆచూకీదారులకు ప్రోత్సాహంగా పనిచేసే ఈ పథకం తక్షణమే అమలులోకి వస్తుంది.

అక్రమంగా సంపాదించిన స్మగ్లర్లు, విదేశీ మారక ద్రవ్య చట్టాన్ని ఉల్లంఘించినవారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడం ప్రధానీ ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోని ఒక అంశమని అధికార ప్రకటన తెలియచేస్తోంది.

దీనిని ప్రస్తుతం ఈ చట్టంక్రింద నియమింపబడిన ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో గల అధికారులు అమలు పరుస్తారు.

స్మగ్లర్లు, విదేశీమారక ద్రవ్య ఉల్లంఘన దారులకు సంబంధించి ఈ క్రింది నిర్దిష్టమైన సమాచారము, పత్రాలను అందజేసిన వారికి బహుమతి యివ్వబడుతుంది.

తగిన అధికారులకు గానీ, రెవిన్యూ విభాగ డైరెక్టరేట్లకు గానీ, ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేటుకు గానీ, లదాయపు పన్ను, కస్టమ్స్ లేదా సెంట్రల్ ఎక్సైజు శాఖకు గానీ తెలియనటువంటి ఈ చట్టం వర్తించే వ్యక్తుల అక్రమ ఆస్తుల వివరాలు తెలిసిన వారికి ఈ బహుమతి యివ్వబడుతుంది. చట్టం వర్తింపు పల్ల జప్తు లేదా జరిమానా పడినచో అది అక్రమ ఆస్తి అని రుజువు అవుతుంది. దాని ప్రాతిపదికపైననే బహుమతి యివ్వబడుతుంది.

జప్తు చేయబడిన ఆస్తిలో లేదా జరిమానాలో 10 శాతం బహుమతిగా యివ్వబడుతుంది. బహుమతి గరిష్ట విలువ రు. 25 వేలకు మించదు. ఆస్తి విలువను కస్టమ్ అధికారం తగిన అధికారులకు వుంటుంది.

ఒక వ్యక్తి ఆస్తి విషయం ప్రభుత్వానికి తెలిసివున్నప్పుడు దానికి రుజువు చట్టం వర్తిస్తుందని సమాచారం తెలిసిన వారికి జప్తు అయిన ఆస్తి విలువ లేదా విధించిన జరిమానాలో 2½ శాతం లేదా రు. 500 ఏది తక్కువైతే అది లభిస్తుంది.

కేసులు ముగిసిన తరువాత అధారాలున్నప్పుడు నిధారణ పూర్తియ్యేలోగా ఆచూకీ దారుడు తాత్కాలిక బహుమతి యిచ్చే ఏర్పాట్లు కూడా చట్టంలో వున్నాయి.

ఆచూకీదారు తొలుత ఒక నిర్దిష్ట ఫారంలో తత్సంబంధమైన అధికారులకు సమాచారాన్ని అందజేయాలి. ఆచూకీదారు గుర్తింపును రహస్యంగా వుంచటం జరుగుతుంది.

4 వేల మందికి ఉద్యోగాలు

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా

హైదరాబాదు, డిసెంబరు 8

1976 అక్టోబరులో రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా 4090 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. వీరిలో 1839 మంది అభ్యర్థులు షెడ్యూలు కులాల - 756 తరగతులు, 95, వెనుకబడినవర్గాలు - 828 అంగవైకల్యం కలవారు - 23, మాజీ సైనికోద్యోగులు - 1.3, రాష్ట్రంలో ఎంప్లాయిమెంటుఎక్స్ఛేంజీలద్వారా అందరకు న్నుందు నెలకంటే అక్టోబరులో 669 మందికి అదనంగా ఉద్యోగాలు వచ్చాయి.

అక్టోబరు నెలలోనే 24497 మంది అభ్యర్థులు తమ పేర్లను ఎక్స్ఛేంజీలో నమోదు చేయించుకున్నారు.

పశ్చిమ బెంగాల్ పరిపాలనలో మార్పులు

కొంతమంది కాంగ్రెసు నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబరు 8

పశ్చిమ బెంగాల్‌లో పరిపాలనా సంబంధమైన మార్పులు చేయాలని రాష్ట్రానికి చెందిన కొంతమంది కాంగ్రెసు నాయకులు విన్నవించారు. వీరిలో మంత్రులు కూడా వున్నారు.

"దేశ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్నవనీ" వారు ప్రకటనలో తెలిపారు.

ఏ పథకం మార్పులు తీసుకురావాలన్న దానిని సర్దుబాటులలో ప్రధాన మంత్రి సిద్ధార్థ శంకర్ రాయ్ తెలిపారు.

ప్రకటనపై సంతకాలు చేసినవారిలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి, కొందరు మంత్రులు శ్రీ నూరుల్ ఇస్లామ్, నామాజీరావు వగైరా కాంగ్రెస్ పార్టీ మంత్రి శ్రీ అనంద్ మోహన్ బిశ్వాస్, ఎమ్మెల్యేలు మరియు శ్రీ గోపాలదుత్తా సహా, మరో కేంద్ర మంత్రి (శ్రీ పట్టాభి రామారావు) ప్రభుత్వ సలహాదారు శ్రీ ఇద్దరు ఎంపీలు.

"పశ్చిమ బెంగాల్ విద్యావ్యవస్థ కష్టాలు రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు క్షీణించడం" వంటి ప్రకటనలో "పశ్చిమ బెంగాల్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు, డిప్టీ ప్రధాన కార్యదర్శుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొనుటకు యువజనులలో నిర్మాణము గురించి మరియు మరో రాజకీయ ప్రయోజనాలను సాధించటానికి చేసే యత్నాలు ఎత్తివేయటమని" వారు అన్నారు.

ప్రావిడెంటుఫండు స్కీము విస్తరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ఎంప్లాయీస్ ప్రావిడెంటుఫండు పథకాన్ని నెలకు రు. 1000 వరకు జీతం పుచ్చుకునే ఉద్యోగులకు కూడా వర్తింపచేస్తూ కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనను జారీ చేసింది.

ఇంతకుముందు యిది రు. 1000 వరకు వేతనం పొందే వారికి మాత్రమే వర్తించేది.

జీవితానికి దగ్గరగా సాహిత్యం

శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ఉద్ఘాటన

హైదరాబాదు, డిసెంబరు 7

"సమాజంలో సరిఅయిన అవగాహన, సాహిత్య పరిజ్ఞానం, జీవితానికి సాహిత్యాన్ని అన్వయించుకోగలిగే శక్తి, ఈ మూడు ప్రస్తుతం రచయితలకు ఉండాల్సిన ప్రధాన లక్షణాలు. ఈ లక్షణాలు లేనిదే ఏ రచయితా తనను ఉత్తమ సాహిత్యాన్నిచేలా వర్చలేడు." అన్నారు. హైదరాబాదులోయువ రచయితల సంఘం అధ్యక్షులు శ్రీమతి పరిమళా సోమేశ్వర్.

గత నెల 27 వ తేదీ ఆదివారం సాయంత్రం ఎర్రమంజిల్ కాలనీ మహిళా మండలి హాలులో శ్రీ మల్లిక్ అధ్యక్షతన హైదరాబాద్ అ.ర.సం. నల్లకుంటగార్ శాఖ ఏర్పాటుచేసిన సాహిత్య సమావేశంలో చూట్లాడుతూ శ్రీమతి పరిమళా సోమేశ్వర్ పై విధంగా అన్నారు.

సాహిత్యానికి సమాజానికి ఉన్న సంబంధం గూర్చి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దాశరథి రంగాచార్య "సమాజ మనుగడకు అవసరమయ్యే వస్తువుల సృష్టి చేసే శ్రామికవర్గం నేటి సమాజంలోని ప్రధాన భాగం. వీళ్ళకు ఉపయోగపడేవిధంగా సాహిత్య సృజన జరుగాలి. నేటి యువకవుల ఆలోచనలు కాలానికి చాలా ముందున్నాయి. వాటిని చిత్రించే కళాకౌశలం కూడా ఏర్పడితే ఉత్తమసాహిత్యం వస్తుంది." అన్నారు.

శ్రీ మల్లిక్ అ.ర.సం. కార్యకలాపాల్ని వివరిస్తూ, హైదరాబాద్ అ.ర.సం. నిర్వహిస్తున్న నాల్గు చిరంజీవి గ్రంథాలయానికి స్వంత భవనాన్ని నిర్మిస్తున్నామని, నిధి సమీకరణ చేయటానికి డిశంబరు 12 వ తేదీన ప్రత్యేక కార్యక్రమం పెట్టామని "సాహితీ చారిత్రా" అన్న నూతన కళాప్రక్రియను సాంస్కృతిక పరిషత్ హాలులో నిర్వహిస్తున్నామని, సాహితీ మిత్రులందరూ రోజువారీ అని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ అ.ర.సం. 40 వ మహాసభలు డిశంబరు 24-26 తేదీల్లో సాంస్కృతిక పరిషత్ హాలో జరుగుతాయని కూడా శ్రీ మల్లిక్ ప్రకటించారు.

మొదట శ్రీ నర్సింహారావు స్వాగతం పలికారు. స్థానిక యువకులు "హే తెలుగు తల్లికి" గేయాన్ని పాడారు. శ్రీపతి కల్పన వందనసమర్పణతో సమావేశం ముగిసింది.

షెడ్యూల్డు తెగగా కురవ

ముఖ్యమంత్రి సిఫార్సు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 9

కురవ వారిని షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కేంద్రాన్ని కోరారని నేటి మధ్యాహ్నం యిక్కడి కురవసంఘం విద్యార్థి హాస్టల్‌లో జరిగిన సభ్యులు శ్రీ ఎల్. నారాయణ ఏర్పాటు విలేకరులకు చెప్పారు.

శ్రీ నారాయణ రాష్ట్ర ఉప్పునేత, గొర్రెల పెంపకందారుల అధ్యక్షులుకూడా. రాష్ట్రంలో కురవవారుఉన్నినేతగొర్రెలపంపకాన్ని వ్యతిరేకిస్తున్నారని 40లక్షలమంది వున్నారని కర్ణాటకలో దీనిని షెడ్యూల్డు తెగజాబితాలో చేర్చారని అయన తెలిపారు.

కురవవారి యిబ్బందులను దృష్టికి తెచ్చేందుకు ఈ నెల 11, 12 తేదీలలో యిర్కడ లేడీ హైదరీ క్లబ్‌లో రాష్ట్రస్థాయి మహాసభ జరుగుతుందని, దీనికి 6000మంది ప్రతినిధులు వస్తారని అయన అన్నారు.

మహాసభలో గవర్నర్ శ్రీ భవనారీ, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ జి. గౌరి మురిహాలీలు ప్రసంగిస్తారు. మహాసభకు మంత్రి శ్రీ కె.వి. నరసన్న అధ్యక్షత వహిస్తారు.

మద్రాసుకు కేంద్ర బృందం రాక

మద్రాసు, డిసెంబరు 9

ఇటీవల మద్రాసు నగరంలో చెంబరంబట్ జిల్లాలో సంభవించిన వరదలవల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రణాళికా సంఘం సలహాదారు (శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యం చంద్ర నాయకత్వాన 7 గురు సభ్యులుగల కేంద్ర బృందం ఢిల్లీనుండి నేడిక్కడకు వచ్చింది.

మార్క్సిస్టుపార్టీ హానికరమైన విధానాన్ని విసర్జించి తిరిగి మాతృసంస్థలో చేరండి !

కోదాడసభలో ఆ పార్టీ కార్యకర్తలకు శ్రీ దొడ్డా నర్సయ్య ప్రభృతుల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

కోదాడ, డిసెంబరు 7

ప్రజలకోసం ఉద్యమించాలి అత్యంత హానికరమైన విధానాలను అనుసరిస్తున్న మార్క్సిస్టు పార్టీ తప్పును ఎంతోమంది ఆ పార్టీని అనుసరిస్తున్న కార్యకర్తలు ఇప్పటికైనా గమనించి తిరిగి మాతృ సంస్థ - భారత కమ్యూనిస్టు పార్టీలో చేరవలసిందిగా తెలంగాణా పోరాటయోధులు, నల్లగొండజిల్లాలో పార్టీ నిర్మాతల్లో ఒకరయిన శ్రీ దొడ్డా నర్సయ్య యివ్వటి జరిగిన బహిరంగసభలో విజ్ఞప్తి చేశారు.

నల్గొండజిల్లా హుజూర్ నగర్ తాలూకా కోదాడ పట్టణంలో యీ నెల 6వ తేదీనాడు స్థానిక కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభకు స్థానిక ప్రముఖులు శ్రీ సెమగొండ సత్యం అధ్యక్షత వహించారు.

సభకు ముందు ఎర్రజండాలతో పార్టీ కార్యకర్తలు ఊరేగింపు జరిపారు. స్థానిక పార్టీశాఖ సభ జరిగే వీధిని, సభాస్థలిని చక్కగా అలంకరించింది. పట్టణ వీధుల్లో అనేకచోట్ల బ్యానర్లు, స్వాగతాల బోర్డులు కట్టారు.

పార్టీలో చీలికలు ఏర్పడిన తరువాత కమ్యూనిస్టుపార్టీ తరుపున ఇప్పుడు బహిరంగ సభ జరగడం ఇదే ప్రథమం కాగా పార్టీ నుంచి చీలిపోయిన అనేకమంది ముఖ్యులు తిరిగి మాతృసంస్థలో ప్రవేశించడంతోఇప్పుడు ప్రజలు ఎంతో ఉత్సాహాన్నిచ్చి ఈ సభను జరుపుకున్నారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డి, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టునాయకులు, శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ మహమ్మద్ రఫీ అలీ, ఖమ్మం జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ కన్నాటి కృష్ణయ్య, ఖమ్మం-నల్గొండ కమ్యూనిస్టు సమితి అధీకృత కార్యదర్శి శ్రీ జి. రాఘవయ్య, ఖమ్మం తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ చామా వెంకటేశ్వరావు, ఖమ్మం తాలూకా పార్టీ నాయకులు శ్రీ మద్దినేని కోటయ్య, శ్రీ గుండెపనేని వెంకటస్వామి, పాలేరు ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి శ్రీ మందపల్లి శ్రీనివాసయ్య, హుజూర్ నగర్ తాలూకా పార్టీ నాయకులు శ్రీపాలవాయి రామకోటయ్య, తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ ఎర్రి నారాయణరెడ్డి, ఇటీవలనే ఎన్టీఆర్‌కాంగ్రెసుకు తిరిగి వచ్చిన శ్రీ దొడ్డా నర్సయ్య, శ్రీ మేదరమెట్ల సుబ్బయ్య, శ్రీ కమతాపురపయ్య, శ్రీ దొడ్డా నారాయణ రావులు వేదికపై ఆసీనులైనారు.

తొలుత రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు సముల అబ్బయ్య కవి శ్రీ గజ్జల మల్లారెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు తూములు పంచాలంటే అనాలు అవహేళన చేసినవారే యీనాడు తూములు పంచుతామంటున్నారు. అంతేకాదు కమ్యూనిస్టుపార్టీ అనేక సంవత్సరాలుగా చెబుతున్న సూత్రాలనే ప్రధాని 20 సూత్రాలుగా ప్రకటించింది. వాటిని కూడా అమలు జరుపనీయనందుకు అర్థపడిన వారంతా యీనాడు తిరిగి రంగంలో దూకి కాంగ్రెసులో ప్రవేశిస్తున్నారు అని తెలిపారు.

ఈ ప్రాంతంలో బలోపేతమైన పార్టీ ఉద్యమాన్ని నిర్మించాలని చెబుతూ పార్టీ చీలిన తరువాత దూరమైన వారంతా తిరిగి మాతృ సంస్థలో చేరుతున్నందుకు వారిని అభినందించారు.

తరువాత శాసన సభ్యులు శ్రీ మహ్మద్ రఫీ అలీ మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీ అవలంబించిన తప్పుడు విధానం పరిణామంగా ఆ పార్టీ నిర్వీర్యమై పోయిందని తన ఖమ్మం జిల్లా అనుభవాన్ని వివరించారు. మిగిలిన మార్క్సిస్టు పార్టీ సోదరులంతా తిరిగి మాతృ సంస్థలో చేరాలని భారత కమ్యూనిస్టు పార్టీ గావించిన విజ్ఞప్తిని తిరిగి గుర్తు చేశారు. తెలంగాణా పోరాటంలో ఎనలేని త్యాగాలుచేసి అనేక నిర్బంధాలకు గురై కమ్యూనిస్టు పార్టీని నిర్మించినవారిని మార్క్సిస్టు పార్టీ "దరిద్ర హీనులని" నిందిస్తూ తమ పత్రికలో వ్రాసినందుకు దుఃఖం వ్యక్తం చేశారు.

శ్రీ దొడ్డా నర్సయ్య ప్రసంగం

తరువాత శ్రీ దొడ్డా నర్సయ్య యిలా ప్రసంగించారు : 30 సంవత్సరాల క్రితం తెలంగాణా తొలిస్వాతంత్ర్య విధానికి వ్యతిరేకంగా, పెట్టుబడిదారీకి వ్యతిరేకంగా జరిగిన సహోజ్వల పోరాటాన్ని ఎలాగు పార్టీ పనిగా కమ్యూనిస్టులు అనుకున్నారో సంపన్న రైతులు కూడా పాల్గొనేటట్లు చేసి ఆ పోరాటం సాగేటట్లు యీనాడు కూడా పార్టీ అదే ఎత్తుగడతో అనేకమంది లుమ్పెనులు రాముపేరిట కలుపుకొని పని చేస్తే దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించే ధ్యేయాన్ని ముందుకు తీసుకుపోగలం.

ప్రజలే మార్గదర్శకులు

మేమంతా యిటీవలనే కమ్యూనిస్టుపార్టీలో చేరినవారుకాదు. ఇటీవలనుంచో కమ్యూనిస్టులముగా వుండి అనేక పోరాటాలు నడిపిన మిత్రులు నారోపాటుగా శ్రీ మేదరమెట్ల సుబ్బయ్య, శ్రీ కమతం రామకృష్ణయ్య శ్రీదొడ్డా నర్సయ్యారావు. అనేక సంవత్సరాలుగా పోరాడి ఎనలేని త్యాగాలు చేసినవారమే. అందు మార్క్సిస్టుపార్టీ యిచ్చిన తప్పుడు అవగాహనతో సోవియట్‌కానికి దగ్గరదూరగ్గనని అర్థం చేసుకోవట

పెద్దాపురం తాలూకాలో 44 వేల ఎకరాల్లో చేతికందకుండా నేలపాలైన వరిపంట

పెద్దాపురం, డిసెంబరు 9

పెద్దాపురం తాలూకాలో పున్న 88 గ్రామాల్లో వరి సాగు చేయబడిన 44 వేల ఎకరాల్లో 9 వేల ఎకరాల పంట అనావృష్టి నల్ల ఖుమిరావే ఎండిపోతే 35 వేల ఎకరాల పంట వసలు అధికవర్షాల నీళ్ళపాలై మునిగిపోయింది. పాపలా పంట పంట కూడా చేతికందకనీటిపాలై పోగా ఎత్తుగ్రామం కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో కుంటం బియ్యం అయ్యుదే సు. 8, 9 దొన్నన అమ్ముతున్నారు. వ్యవసాయ కార్మికులకూ యిప్పుడే పనులుకరువైపోయాయి

కనుక వెంటనే ప్రభుత్వం రైతులకు తగినంత ఆర్థిక సహాయం అందించాలని పశుగ్రాసం సరఫరా చేయించాలని, విత్తనాలు సబ్సిడీ చేయాలని, తాలూకాలో పూర్తిగా పాడైపోయినవారికి ముమ్మతు చేయించాలని, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలని, చౌకడిపోలద్వారా బియ్యం అతిసరికి అందించాలని యీ గ్రామాలలో పరిస్థితిని పరిశీలించవచ్చిన పెద్దాపురం పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బర్క అప్పారావు ఒక ప్రకటనలో కోరారు.

మంత్రి శ్రీ నారాయణస్వామి తూ॥గో॥ జిల్లా పర్యటన

కుటీర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ వై. నారాయణస్వామి తూర్పు గోదావరి జిల్లా కుమారపురం, పసుపర్తిపాలెం, దివిలి, రాజాపాలెం, తదితర గ్రామాలు పర్యటించి ఆ ప్రాంతాలలో మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా యానాం 3వ నియోజకవర్గంలో నమితి అధ్యక్షులు కాన సత్యులు శ్రీ వై. నారాయణస్వామి అధ్యక్షతనజరిగిన సమావేశంలో ఏప్రగ్రామంలోనూ మెట్టకాలేజీలో తయారయిన పంటల పరిస్థితిని, రకాలు పేరిగి, ఎకరులేని దీనావస్థలు రైతులు, వ్యవసాయ కార్మికులు చెప్పుకున్నారు.

పంటలు పోయిన రైతులకు రెమిషన్, రుణాల మంజూరు, పశువుల వాయిదా, లెవీ రద్దు తదితర సూచనలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి చెప్పడం జరిగింది.

మంత్రివెంట శాసనసభ్యులు శ్రీ పంతం నర్సునాథం శ్రీ సిహెచ్ వెంకటరత్నం, కాకినాడ ఆర్ డి ఓ శ్రీ కె. చంద్రశేఖరరావు, ఏలేరు డివిజన్ పి డబ్ల్యు డి. ఇంజనీర్ శ్రీ విశ్వనాథరావు, పెద్దాపురం ఆర్. డి.ఓ. శ్రీ యం త్రిరామమూర్తి, బి డి.ఓ. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, తహశీల్దారు శ్రీ కె. వెంకటరెడ్డి పదితరు ఉన్నారు.

గోరింట గ్రామంలో ఆర్థిక సహాయం

పెద్దాపురం తాలూకా గోరింటగ్రామంలో తుపానువల్ల బడిపోయిన 3వ వార్డు గుడిసెల వారికి పెద్దాపురం డిప్యూటీ కలెక్టరు శ్రీ యం. శ్రీరామమూర్తి యితలకి సు రు.2,000 సహాయం అందజేశారు.

మునిగిపోయిన ఏలుదుర్తి భూములు

పెద్దాపురం తాలూకా రాయపరం గ్రామానికి చెందిన "జగపతి తిమ్మరాజు చెరువు" తూవాను ఎలక పూర్తిగా నిండి, పొంగి పోయినందున ఎలుదుర్తి గ్రామానికి చెందిన సుమారు 100 ఎకరాలు వరి పంట మునిగి పోయింది.

పెద్దాపురం తహశీల్దారు శ్రీ కె వెంకన రెడ్డి, బి. డి. ఓ శ్రీ కె. రాధాకృష్ణ శాసన సభ్యులు శ్రీ పంతం నర్సునాథం యీ నెల 4వతేదీ ఆ గ్రామాలు చూసేందుకు వెళ్ళారు. రైతులు తమ యిబ్బందులు చెప్పారు. తాముచుట్టినీరిడువవలసిందిగాతహశీల్దారు బి డి ఓలను రైతులు చెప్పారు.

ధర్మాజీగూడెం ప్రాంతంలో పైర్లన్నిటికీ నష్టం

తుపాన్లవల్ల చేంతలపూడి తాలూకా ధర్మాజీగూడెం ప్రాంతంలోని పైర్లన్నిటికీ నష్టం వాటిల్లింది. ఎక్కువ భాగం కోసి ఎండబెట్టి వున్న వరి వరద నీటికి కొట్టుకొని పోయింది కొన్ని పనల మీద ఒక్క నాడు మాదిరిగా మొలిచాయి

నిలబడివున్న చేనన్నీ వరద పారి నేల మట్టమై చేతికందని పరిస్థితిలో వున్నాయి. వేసిన నారుమడులు ముక్కిపోయాయి.

మిర్చి తోటలన్నీ వాడిపోయి క్రమేపీ కమ్మిపోతున్నాయి పూర్తిగా తలలు వాల్చి వచ్చిపోయింది ధనియాలు, చెరకు పనస, మిరుము, ఉలవ పైర్లు పాడై పోయాయి.

ఈ విపరీత పరిస్థితిలో తక్షణ సహాయాన్ని రైతులు ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు.

ఎర్రకాలువ వరదప్రాంతంలో శ్రీ ముసలయ్య పర్యటన

ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తాడేపల్లి ముసలయ్య యిటీవల ఎర్రకాల్వ వరద ప్రాంతంలో పర్యటించారు.

నిడదవోలు సమీప గ్రామాలైన శింగవరం, తాడిమళ్ళ-కోడుమామిడి గ్రామాల్లో ఎర్రకాల్వ వరదనీరు గురైన పొలాలనుఆయన సందర్శించారు.

6 వ తేదీన ఆయన శింగవరంవచ్చారు. గ్రామ సర్పంచ్ శ్రీ ఆంజనేయరాజు, జిల్లా కాంగ్రెస్ సభ్యులు శ్రీ ముదునూరి నారాయణరాజు, రైతు ప్రముఖులు శ్రీ సాగిరాజు సూర్యనారాయణరాజు మంచిగుర్తైన పంట పొలాలను చెరువు తొట్టలు, వరి కుప్పలు ఆయనకు చూపించారు. ఈ గ్రామ రైతాంగం చాలా నష్టపోయిందని తెలిపారు

ప్రభుత్వం నుండి అవసరమైన సహాయ సహకారాలందించేందుకు గిట్టని కృషి చేస్తానని శ్రీ ముసలయ్య అన్నారు.

ధాన్యం కుప్పలో అన్నం

ఏప్రిలునాటికి 6 మైళ్ళ దూరంలో వున్న కడుకువాడ పేటపూతిలో ఒక రైతు 10 ఎకరాల ధాన్యం కుప్పలాంచి కొంచెం వరికిసి ఈగా చూశాడు. కుప్పలకి ఆరోచ్చిందిగాలేదు. వరదనీరు కలిసి పుడికి వుంటుంది గింజ అన్నమై ఉంది గట్టి-మాత్రం సుళ్ళిపోయి కంపు కొడుతోంది

ప్రక్కనే వున్న తాడేపూడి రెండో సంటు పోసిన నారుమడ్డు, అలానే మిగిలిన గ్రామాల్లో పోసిన నారుమడ్డు పూర్తిగా సుళ్ళిపోయాయి.

కొరుకుండానే.....

అది కడుకువాడ పేటపూతిలో 600 ఎకరాలు పంట అసలు కొడపలి పెట్టి కోయకుండా పోయింది. మిగిలిన పొలాల్లో పిలోని మోసి బైటకు తెచ్చినందుకు సూర్చినందుకు. 300 యిస్తుకుంటున్నారు తోంది, ఎకరానికి 3,4 బస్తాలే. అదీ బస్తాకు 40 41 లకు మిల్లర్లకు ప్రతిమాలి అమ్మాల్సివస్తుంది.

ఆశ నిరాశై తే....

అవేదనావేదనలా!

ఒక ప్రక్క ఆశ నిరాశై రైతులు

యు. పి. లో 32 ఎలక్ట్రానిక్ పరిశ్రమలు

లక్నో, డిసెంబరు 9

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 32 ఎలక్ట్రానిక్ పరిశ్రమల సముదాయాలను నెలకొల్పడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పథకాన్ని రూపొందించింది.

చేయాలని, రైతులను శిస్తు రెమిషన్ పథకాల పర్యటన ద్వారా ఆదుకోవాలని, సూపర్ బజార్ ద్వారా పెట్టి జీవితావసర వస్తువులు అందించాలని తీర్మానంలో కోరారు

ఈ గ్రామ కమ్యూనిస్టు కమిటీ శ్రీ జక్కా గంగాధరరావు అధ్యక్షతన సమావేశమై పరిస్థితిని సమీక్షించి పై తీర్మానం చేసింది

మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ విజ్ఞప్తి

మార్కాపురం తాలూకాలో అనావృష్టి, అతివృష్టి వల్ల మెట్టపైర్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల చెరువులు క్రింద మాగాణి కూడా దెబ్బతిన్నది.

కనుక ఈ తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించి వెంటనే సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని, పేద ప్రజలను విరివిగా అన్నులిస్సించాలని కోరుతూ మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ యీనెల 8 న శ్రీ టి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది

కంచికచర్ల బ్రాంచి కాంగ్రెస్ కమిటీ వినతి

కంచికచర్ల బ్రాంచులో తాలకరిలో అధిక వర్షాల మూలంగా, తర్వాత వర్షాభావంవల్ల తర్వాత చుపానువల్ల పూనపైర్లు, పత్తి రోటల, జొన్న, ఎత్తి, మిర్చి తదితర పంటలన్నీ నాశనమైపోయాయి

కనుక శిస్తు రెమిషన్ యిచ్చి వాణిజ్య పన్నులు రద్దుచేసి, అన్ని రకాల అప్పులు వడ్డీలు వాయిదా వేసి, తిరిగి రుణాలు మంజూరు చేయాలని, ఎత్తగ్రామం సర్వేలు చేయాలని కోరుతూ కంచికచర్ల బ్రాంచి కాంగ్రెస్ కమిటీ యీనెల 1 న శ్రీ నన్నపనేని అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

ఏలూరు మార్కెట్ కమిటీ విజ్ఞప్తి

ఏలూరు, డిసెంబరు 8

తుపాను తాకిడికి పంట పూర్తిగా నష్టపడిన రైతాంగం జీవన పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఏలూరు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ పాలక వర్గం. అధ్యక్షులు శ్రీ కె రాధాకృష్ణారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

రైతాంగానికి సహకార సంస్థలు బ్యాంకులు, భూమి అభివృద్ధి బ్యాంకు మంజూరు చేసిన స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలికంగా మార్చాలని, అవసరమైన వడ్డీ మాఫీ చేయవలసి, 'రబీ' 'ఖరీఫ్' పంటలకు రాగానంగా రుణాలిస్తూండాలని, తడిసిన ధాన్యాన్ని కొనటంలో వత్తిడులు నానా యిబ్బందులు పెడుతున్నందున ఫుడ్ కార్పొరేషన్‌వారే గిట్టుబాటు ధరకు కొనే ఏర్పాటు చేయాలని, ఎత్తుగ్రామం పండించుకోనేందుకైన ఎకరానికి 100 సబ్సిడీయివ్వాలని, పేలు రకమైన విత్తనాలను వెంటనే సేకరించి సహకార సంస్థల ద్వారా సరఫరా చేయించాలని కూలి పోయిన బోరుబావులు పునర్నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం చేయాలని, గంజాయిసేర చెరువుపుట్టువు రాష్ట్రాలకు ఉపాధి కల్పించాలని కోరారు.

శ్రీ కూనేశ్వరరావు విజ్ఞప్తి

చింతలపూడి తాలూకా యీ సంవత్సరం కరువు ప్రాంతంగా మారింది, మూడింట రెండొంతుల పంట నీడులేక మాడిపోయింది, మిగిలిన భాగం క్రిమి, తెగులు యిబ్బందుల వచ్చిన తుపాను పలితంగా పొంగిన ఏట్లు, వాగులకు పడిపెట్టుకు పోయింది, వెంటనే ప్రభుత్వం సహాయ కార్యక్రమాలను చేపట్టాలని శాసనసభ్యులు శ్రీ టి కూనేశ్వరరావు ఒక విజ్ఞప్తి చేశారు.

ఖరీఫ్, పొగాకు పంటలు నష్టపోయాయని, వ్యవసాయ కార్మికులకు పనులు లేవని, అందువల్ల వారి ఉపాధి కల్పనకై రోడ్డు పనులు, మైనర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

నాగులాపల్లి లో నష్టాలు

అనకాపల్లి తాలూకా నాగులాపల్లి గ్రామంలో యీ సంవత్సరం అక్టోబరు నెల వరకు వర్షాలులేక పంటలు వేసేందుకుకూలీలు లభకపోగా, నూతుల సహాయంతో వేసిన పంటలు యీమధ్య వచ్చిన గాలివానవల్ల పూర్తిగా దెబ్బతిన్నాయి. దిగుబడి రోటలుకూడా పోయాయి.

ఎత్తగ్రామంకోసం యితర ప్రాంతాలకు వెళ్ళిన పరిస్థితి ఏర్పడింది. రైతులు నైతికంగా చాకడిపోలలో బియ్యం కొనుక్కోవలసిన దుస్థితి తలెత్తింది.

కనుక ప్రభుత్వం శిస్తు రెమిషన్‌తోపాటు అప్పుల వసూళ్ళు వాయిదా వేయాలని, చౌకడిపోలు ఏర్పాటు చేయాలని, ఎత్తగ్రామం సరఫరా చేయాలని గ్రామ రైతు సంఘ కార్యదర్శి శ్రీ మొల్లేటి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

దేవాలయార్చక కర్షకులకు ప్రభుత్వసహాయానికై వినతి

రాష్ట్రంలో తుపానువల్ల నష్టపోయిన దేవాలయార్చక కర్షకులకు ఎకరానికి సహాయం చేయాలని, 76-77 పనలిచ్చు కండిషన్ రద్దు చేయాలని రాష్ట్రంగా అర్చక ఎంప్లాయీస్ కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానంలో కోరింది.

శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సహకారం

భారత్, పోలెండ్ ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 9

భారత్, పోలెండ్‌ల మధ్య శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సహకారంపై నిన్న జరిగిన రెండు దేశాల అంతర్ మంత్రిత్వ స్థాయి సమావేశంలో చర్చించారు

పరిశోధక శాఖ స్టేట్ మంత్రి శ్రీ శంకర్ ఘోష్ సమావేశానికి అధ్యక్షత వహించారు

పోలెండ్ ప్రతినిధి వర్గానికి విద్యా శాస్త్రీయ, సాంకేతిక శాఖల మంత్రి లెఫ్టినెంట్ జనరల్ యస్. కలాస్కి నాయకత్వం వహించారు.

1974 లో రెండు దేశాల మధ్య కుదిరిన శాస్త్రీయ, సాంకేతిక ఒప్పందాన్ని నేటి సమావేశంలో సమీక్షించారు పరస్పర సహకారాన్ని విస్తృతి పరిచుకోవడానికి గల రంగాలను స్థూలంగా గుర్తించారు. రెండు దేశాల అధ్యయన బృందాలు రేపు సమావేశమై ఒక డాక్యుమెంట్‌ను రూపొందిస్తాయి.

ఈ ప్రాతిపదికపై వచ్చే మాసంలో పోలెండ్ వర్కర్స్‌పార్టీ ప్రధాన కార్యదర్శి మన దేశంలో జరుపనున్న పర్యటన సందర్భంగా చర్చించుకొనే శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేయటం జరుగుతుంది

నేటి సమావేశంలో శ్రీ శంకర్ ఘోష్ ప్రసంగిస్తూ, రెండు దేశాలమధ్య ప్రస్తుతం గల ఒప్పందం క్రింద సాధించిన పురోగతిని సమీక్షించుకునేందుకు రెండు పక్షాల వారికి లెఫ్టినెంట్ జనరల్ కలాస్కి పర్యటన దోహదం చేస్తుందన్నారు.

పోలెండ్ వర్కర్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి భారత పర్యటన సందర్భంగా శాస్త్రీయ సాంకేతిక సహకారాన్ని మరిన్ని శిఖరాలకు తీసుకెళ్ళేందుకు కలాస్కి పర్యటన పునాది వేస్తుందన్నారు.

1974 ఒప్పందం ప్రాతిపదికపై బొగ్గు గనులు, నాన్ ఫెర్రస్ లోహాలు, జలవనరులు అడవులు తదితర రంగాలలో శాస్త్రీయ, సాంకేతిక, సహకారానికి సంబంధించి రెండు దేశాల మధ్య 1975 లో కుదిరిన ఒప్పందాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

ఈ ఒప్పందంలో భాగంగానే రెండు దేశాల శాస్త్రవేత్తలు, సాంకేతికవేత్తల మార్పిడులు చేసుకున్నాయి శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకునేందుకు అధ్యయన బృందాలను నెలకొల్పటం జరిగింది.

లెఫ్టినెంట్ జనరల్ కలాస్కి ప్రసంగిస్తూ తన ప్రస్తుత పర్యటన సందర్భంగా 1974 ఒప్పందాన్ని సమగ్రాత్మకంగా సమీక్షించి అందులోని అభివృద్ధికర అంశాలను రూపొందించి ఒప్పందాన్ని పటిష్టవంతం చేసుకోవడం జరుగుతుందన్నారు.

కలాస్కి నిన్నక్కడకు వచ్చినపుడు విమానాశ్రయంలో శ్రీ శంకర్ ఘోష్, శాస్త్రీయ, సాంకేతికశాఖకు చెందిన సీనియర్ అధికారులు స్వాగతం చెప్పారు.

కలాస్కి మనదేశంలో 7 రోజులపాటు పర్యటిస్తారు. రేపు ఆయన ప్రధాని శ్రీమతి గాంధీని కలుస్తారు

తుపాను బాధితులకు విరాళం

గుడివాడ, డిసెంబరు 8

తుపాను బాధితుల సహాయార్థం విరాళాలివ్వవలసినదిగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా పౌర సంబంధశాఖ కార్యాలయ సిబ్బంది ఒక రోజు వేతనమైన రు 31.50 ను విరాళంగా ఇచ్చారని తాలూకా ఫారసంబంధ శాఖాధికారి శ్రీ ఆర్. సుబ్బారావు తెలియజేస్తున్నారు

తుపాను బాధితుల సహాయార్థం గుడివాడ ఆర్ టి సి. డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ పేర్ జహురుద్దీన్ తమ ఒక రోజు వేతనమైన రు 22 అందజేసారు

నాగార్జున యూనివర్సిటీ ఉపాధ్యాయేతర సిబ్బందిచే

నాగార్జున విశ్వవిద్యాలయం ఉపాధ్యాయేతర సిబ్బంది అసోసియేషన్ ముఖ్యమంత్రి వరద బాధిత సహాయ నిధికి రు. 184 విరాళాన్ని యిచ్చింది. పై మొత్తాన్ని డ్రాఫు ద్వారా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు పంపారు.

పట్టాలు తప్పిన గూడ్సు రైలు

గౌహాతి, డిసెంబరు 9

కుమెర్‌హూర్ రైల్వేస్టేషన్ సమీపంలో నడుచుకుంటూ ఒక గూడ్సు రైలు పట్టాలుతప్పటంతో ఈశాన్య సరిహద్దు రైల్వేలోని హాల్లా, న్యూజల్పాయ్‌గురి స్టేషనుల మధ్య రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది.

ఈ ప్రమాదంలో ఎవరూ మరణించలేదని ఈశాన్య సరిహద్దు రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు.

V కామన్ పరీక్షలు !

"శ్రీ గిరిజా టెస్టు పేపర్సు"

జవాబులతో

(రచన: శ్రీ బి. శోభనాచలం)

తెలుగు, ఇంగ్లీషు, సాంఘిక, సామాన్య, గణిత శాస్త్రములపై

మోడల్ టెస్టు పేపర్సు - 24

S. C. E. R. T మోడలును దృష్టి యందుంచుకొని

పరీక్ష విధానం ఎంత కఠినంగా ఉన్నా, పరీక్ష పోకడ ఎలా మారినా, అన్నింటిని తట్టుకొని జయమును సాధించేందుకు వీలుగా కూర్పు చేయబడినవి

అన్ని సబ్జక్టు ఒకే పుస్తకములో — వెల : రు. 3-00

శ్రీ గిరిజా పబ్లికేషన్సు, - విజయవాడ-1.

క్రిష్టమస్ శుభాకాంక్షలతో!

రు25/-అంతకుమించిన వస్త్రములనుకొని

రూ 10,000 లు.

వరకు బహుమతులు పొందండి

లక్ష్మీ సిల్క్ & మార్ట్ గవర్నరుపేట రోడ్ విజయవాడ-2

M/s శిల్పా వస్త్రసుందరి

ఈ సదవకాశము 1-11-76 నుండి 16-6-77 వరకు మాత్రమే !

డ్రా తేదీ 30-6-77 లక్ష్మీ జనరల్ స్టోర్సునందు, పా॥ 7 గం॥ లకు

మరియు 1977 జనవరి 1, మార్చి 1, మే 1, తేదీలలో

మినీ డ్రాలు బహుమతులు కూడా కలవు!

ఈ గిఫ్టస్కీము తాలూకు సర్వహక్కులు మావిమాత్రమే.

Sagar Bar & RESTAURANT

Visit for QUALITY LIQUARS COURTEOUS & EXPERTISED SERVICE

OPP: VIJAYA TALKIES, Dr. RAMACHANDRA RAO ROAD

సాగర్ బార్ & రెస్టారెంట్ విజయవాడ

ANDHRA UNIVERSITY

NOTIFICATION

1) The last date for payment of Examination fee and submission of applications for admission to all the Post-Graduate Examinations in Arts, Commerce and Science, The Pharmacy and the Diploma Examinations to be held in 1977 has been fixed to 15th December, 1976

2) The dates for the commencement of previous and Final Examinations will be notified later

3) Guntur is not a Centre for Private Candidates and another Centre in addition to University campus Waltair will be notified later

4) Applications received after the dates Prescribed above will be accepted by the Vice-Chancellor at his discretion on payment of penal fee at the following rates provided the Candidates do not present new subjects

For first two days (i. e 16th & 17th)	Rs 2/-
Between third and tenth day (i. e upto 27th Dec 1976)	Rs 10/-
Between eleventh and twentieth day (i. e upto 4th Jan 1977)	Rs 50/-

Applications for the Examinations received after 4th January 1977 even with maximum penal fee will not be accepted

University Office, WALTAIR, Dated 16-11-1976 } CH. Sivramamurty, Controller of Examinations

Endt. No B III (Sup)/6315/76, dt 1-12-1976.

ఆనంద తాండవమాడే శివుడు! అనంతలయుడు చిదంబర నిలయుడు!!

నవతా ఆర్ట్స్

అమరీకా అమ్మాయి

క్రిష్మస్ కానుక

నిర్మాత: ఎన్.కృష్ణంరాజు

దర్శకత్వం: సంగీతం శ్రీనివాసరావు

సంగీతం: జి.కె.వెంకటేశ్

కెమెరా: బాలు మహేంద్ర

మాటలు: గొల్లపూడి

అన్నపూర్ణా రిలీజ్

4 వ వారం

ANNAPURNA

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : సి. రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004. R. No. 1158/57